వాయిస్ ఆఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
VOICE OF PRAJALU
తెలుగు దినపత్రిక
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
మంగళవారం, ఫిబ్రవరి 24, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## కొయ్యలగూడెం మండలంలో రవాణా సమస్యకు పవన్ పరిష్కారం



ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న రవాణా సమస్యకు పరిష్కారం లభించింది. ఆయన ప్రత్యేక చొరవతో ఎర్రంపేటరాజవరం గ్రామాల మధ్య 3 కిలోమీటర్ల డొంక రోడ్డు నిర్మాణం కేవలం మూడు నెలల్లోనే పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. గతంలో ఈ దారి బురదమయంగా ఉండి, ప్రయాణానికి తీవ్ర ఇబ్బందికరంగా ఉండేది. స్థానికులు, రైతులు పడుతున్న కష్టాలను తెలుసుకున్న పవన్ కల్యాణ్, ఈ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) నుంచి రూ.60 లక్షల నిధులు మంజూరు చేయించి పనులను వేగవంతం చేశారు.

## సర్కారు ఉద్యోగులకు

# ఆరోగ్య, బీమా భద్రతా పథకాలు

### రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు సమగ్ర ఆరోగ్య భద్రత.. ప్రమాద బీమాతో కుటుంబాలకు ఆర్థిక రక్షణ

- ప్రీమియం లేకుండానే బీమా అందించే ప్రత్యేక విధానం
- నగదు రహిత వైద్య సేవలకు క్యాష్‌లెస్ హెల్త్ స్కీమ్ అమలు
- 17 లక్షల మందికి పైగా లబ్ధిదారులను లక్ష్యంగా పథకం
- ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో విస్తృత చికిత్సా సదుపాయాలు
- వైద్య శాఖలో సంస్కరణలకు కేబినెట్ కీలక నిర్ణయాలు
- ఉద్యోగ సంఘాల దీర్ఘకాల డిమాండ్‌కు పరిష్కారం
- డిజిటల్ హెల్త్ కార్డులతో పారదర్శక వైద్య సేవలు
- ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత




**ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆరోగ్య భద్రతతో పాటు జీవిత బీమా సదుపాయాన్ని కల్పించే రెండు కొత్త పథకాలను ప్రకటించడం ద్వారా ఉద్యోగుల భవిష్యత్తుకు ఆర్థిక, వైద్య పరమైన రక్షణ కల్పించే దిశగా ప్రభుత్వం ముందడుగు వేసింది. దేశంలో అరుదుగా కనిపించే విధంగా ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఈ పథకం కింద లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎటువంటి ప్రీమియం చెల్లించకుండానే బీమా ప్రయోజనాలను పొందే విధంగా రూపకల్పన చేయడం విశేషం.**

హైదరాబాద్: ప్రమాద బీమా పథకం కింద ఉద్యోగి ప్రమాదంలో మరణించిన సందర్భంలో కుటుంబానికి భారీ పరిహారం అందేలా వ్యవస్థను రూపొందించారు. అదే సమయంలో సహజ మరణం సంభవించినా ఆర్థిక సహాయం అందేలా నిబంధనలు చేర్చడం ద్వారా కుటుంబాల భద్రతను కూడా పరిగణనలోకి తీసుకున్నారు. సాధారణంగా బీమా పథకాల్లో ప్రీమియం భారంగా ఉండే పరిస్థితి ఉంటుంది. అయితే ఈ పథకంలో ఉద్యోగులు, పెన్షనర్లు నేరుగా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం ముందుకొచ్చింది. దీని వల్ల తక్కువ వేతనాలు పొందే ఉద్యోగులు కూడా సమానంగా ప్రయోజనం పొందే అవకాశం కలుగుతుంది. ఇదే సమయంలో నగదు రహిత వైద్య సేవలను అందించే క్యాష్‌లెస్ ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ అమలు నిర్ణయం ఉద్యోగ వర్గాల్లో విశేష చర్చకు దారితీసింది. అనారోగ్య సమయంలో ఆస్పత్రుల్లో భారీ ఖర్చులు భరించాల్సిన పరిస్థితి అనేక కుటుంబాలను ఆర్థికంగా కుంగదీస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆస్పత్రులతో పాటు ఎంప్యానెల్ చేసిన ప్రైవేట్ ఆస్పత్రుల్లో కూడా నగదు చెల్లించకుండా చికిత్స పొందే సౌకర్యం కల్పించడం సమగ్ర సంక్షేమ చర్యగా భావించవచ్చు. వేల సంఖ్యలో వైద్య సేవలను పథకం పరిధిలోకి తీసుకురావడం ద్వారా సాధారణ రోగాల నుంచి క్లిష్టమైన చికిత్సల వరకు విస్తృత సేవలు అందేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.

ఈ పథకం ద్వారా ఉద్యోగులు, పెన్షనర్లు మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యులు కూడా లబ్ధి పొందడం మరింత ప్రాముఖ్యత కలిగిన అంశం. కుటుంబ ఆరోగ్య భద్రతను సమగ్రంగా కవర్ చేయడం వల్ల ఉద్యోగులపై ఉండే వైద్య ఆందోళనలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. ఉద్యోగులు తమ మూల వేతనంలో చిన్న శాతం వాటాను చెల్లించగా, ప్రభుత్వం సమాన భాగస్వామ్యంతో ట్రస్ట్‌కు నిధులు సమకూర్చే విధానం దీర్ఘకాలిక స్థిరత్వాన్ని సూచిస్తుంది.

ఇటీవలి కాలంలో వైద్య ఖర్చుల భారం పెరుగుతున్న నేపథ్యంలో ఈ తరహా క్యాష్‌లెస్ వ్యవస్థ అవసరం మరింత స్పష్టమైంది. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో లెటర్ ఆఫ్ క్రెడిట్ ఆలస్యాలు, చెల్లింపుల సమస్యల వల్ల ఉద్యోగులు ఎదుర్కొన్న ఇబ్బందులు

(మిగతా 2వ పేజీలో)



## రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**ప్రథమ సంవత్సరం బుధవారం, ద్వితీయ సంవత్సరం గురువారం నుంచి పరీక్షలు**

- రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో 1495 పరీక్ష కేంద్రాల ఏర్పాటు
- మొత్తం 9.97 లక్షల మంది హాజరు కానున్న వార్షిక పరీక్షలు
- ఐదు నిమిషాల ఆలస్యానికి కూడా పరీక్ష రాసేందుకు అనుమతి
- విద్యార్థుల రవాణా కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సుల సదుపాయం
- ఒత్తిడి నివారణకు హెల్ప్‌లైన్, కౌన్సెలింగ్ సేవలు అందుబాటులో

హైదరాబాద్: ఇంటర్ వార్షిక పరీక్షలు ఈ నెల 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్నాయి. బుధవారం నుంచి ప్రథమ సంవత్సరం, గురువారం నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఇంటర్ విద్య కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు విద్యాశాఖ పలు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో మొత్తం 1495 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఏడాది ఫస్ట్ ఇయర్‌కు 4,89,126 మంది, సెకండ్ ఇయర్‌కు 5,07,949 మంది కలిపి మొత్తం 9,97,075 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. భారీ సంఖ్యలో విద్యార్థులు పరీక్షలు రాయనున్న నేపథ్యంలో కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే విద్యార్థులకు సౌలభ్యం కల్పించే ఉద్దేశంతో ఐదు నిమిషాల వరకు ఆలస్యంగా వచ్చినా పరీక్ష రాసేందుకు అనుమతిస్తామని అధికారులు స్పష్టం చేశారు. అయితే, సమయానికి ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షల సమయంలో ఎలాంటి రవాణా ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో పారదర్శకత కోసం

(మిగతా 2వ పేజీలో)


## ర్యాపిడో ప్రయాణం ప్రాణాలను బలిగొన్న ప్రమాదం

- దుబాయ్ వీసా ప్రక్రియ కోసం నగరానికి వచ్చిన యువతి దుర్మరణం
- పార్ట్‌టైమ్ ర్యాపిడో డ్రైవర్‌గా పనిచేసిన హోంగార్డు కూడా మృతి
- బంజారాహిల్స్‌లో అతివేగంతో వచ్చిన ట్యాంకర్ ఢీకొన్న ఘటన
- బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టడంతో ఇద్దరూ అక్కడికక్కడే కిందపడ్డారు
- తీవ్ర గాయాలతో ఆస్పత్రికి తరలించినా హోంగార్డు ప్రాణాలు నిలువలేదు
- డ్రైవర్‌ను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసిన పోలీసులు




హైదరాబాద్ : హైదరాబాద్‌లో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం రెండు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. ఉపాధి కోసం దుబాయ్‌కు వెళ్లే ఆశలతో నగరానికి వచ్చిన యువతి, అదనపు సంపాదన కోసం పార్ట్‌టైమ్‌గా ర్యాపిడో నడుపుతున్న హోంగార్డు ఒకే ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం కలచివేసింది. బంజారాహిల్స్ పోలీసుల వివరాల ప్రకారం, ఏపీలోని విజయనగరం జిల్లాకు చెందిన కొల్లూరు అక్షిత (20) హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తి చేసి దుబాయ్ వెళ్లేందుకు వీసా ప్రక్రియ కోసం ఆదివారం రాత్రి హైదరాబాద్‌కు చేరుకుంది. చింతల్‌లోని స్నేహితురాలి ఇంట్లో ఉన్న ఆమె సోమవారం ఉదయం మెహిదీపట్నంలో ఇంటర్వ్యూకు

(మిగతా 2వ పేజీలో)



## ఏ దేశమైనా ఆటలాడాలని చూస్తే భారీ టారిఫ్ విధిస్తాం: ట్రంప్

- సుప్రీంకోర్టు తీర్పును అలుసుగా తీసుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరిక
- సుప్రీంకోర్టు తనకు తెలియకుండానే మరిన్ని అధికారాలు కట్టబెట్టిందని వ్యాఖ్య
- దశాబ్దాలుగా కొన్ని దేశాలు అమెరికాను కొల్లగొట్టాయని ఆరోపణ

## హైదరాబాద్ మెట్రో రైలుపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం

- హైదరాబాద్ మెట్రోను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని నిర్ణయం
- ఎల్ అండ్ టీతో సూత్రప్రాయంగా గత ఏడాది ఒప్పందం
- రూ.13 వేల కోట్ల రుణాలను బదలాయించుకోనున్న ప్రభుత్వం



# జనగణన 2027కు 33 ప్రశ్నల ప్రశ్నావళి ఆమోదం

- రాష్ట్ర మంత్రివర్గం తొలి విడత హౌస్ లిస్టింగ్‌కు గ్రీన్‌సిగ్నల్
- ప్రతి ఇంటిని సందర్శించి యజమాని, గృహ వివరాల సేకరణ
- ఇంటి నిర్మాణం, గదుల సంఖ్య, వసతులపై వివరాలు నమోదు
- వాహనాల వంటి ఆస్తి సమాచారం కూడా నమోదు చేయాల్సిందే
- మొబైల్ యాప్ ద్వారా డిజిటల్ డేటా సేకరణకు ఏర్పాట్లు
- అభివృద్ధి, సంక్షేమ, రిజర్వేషన్ల విధానాలకు కీలక గణాంకాలు



హైదరాబాద్: ండజనగణన2027 తొలి విడతకు సంబంధించిన 33 ప్రశ్నల ప్రశ్నావళికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సెస్ నిర్వహణకు యంత్రాంగం సన్నద్ధమవుతోంది. సాధారణంగా వేసవి సెలవుల సమయంలో ఈ ప్రక్రియ చేపడతారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జనగణన నిర్వహించబడు తుండగా, రాష్ట్రాల వారీగా జనగణన విభాగం సంచాలకులు పర్యవేక్షణ చేపడతారు. తొలి విడతలో జనగణన సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి నిర్దేశిత ఫార్మాట్ ప్రకారం వివరాలను సేకరిస్తారు. ప్రతి ఇంటి యజమాని, కుటుంబ సభ్యులు, గృహ స్థితి, వసతులు, జీవన పరిస్థితులకు సంబంధించిన మొత్తం 33 రకాల ప్రశ్నలు అడిగి సమాచారం నమోదు చేయాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. పౌరులు కోరిన వివరాలను తప్పనిసరిగా వెల్లడించాల్సి ఉంటుంది. ఇంటి నిర్మాణ విధానం, గదుల సంఖ్య, తాగునీటి సౌకర్యం, విద్యుత్ వినియోగం, పారిశుద్ధ్య వసతులు వంటి గృహ సంబంధిత అంశాలతో పాటు కార్లు, మోటార్ సైకిళ్లు వంటి ఆస్తి వివరాలను కూడా నమోదు చేయాల్సి ఉంటుంది. ఈ సమాచారంతో ప్రజల జీవన స్థితిగతులపై సమగ్ర

(మిగతా 2వ పేజీలో)



## హౌసింగ్ బోర్డు భూములకు భారీ ధరలు

- గచ్చిబౌలిలో చదరపు గజం రూ.1.76 లక్షలకు రికార్డు
- కూకట్‌పల్లి బాలాజీ నగర్‌లో రూ.1.64 లక్షలకు విక్రయం
- వేలంలో ప్లాట్లకు తీవ్ర పోటీ, 50 మంది బిడ్డర్ల పాల్గొనడం
- ఎంఐజీ, హెచ్ఐజీ ప్లాట్లపై అధిక డిమాండ్ నమోదు
- మొత్తం విక్రయాల ద్వారా రూ.34.27 కోట్ల ఆదాయం

# సర్కారు ఉద్యోగులకు ఆరోగ్య, బీమా భద్రతా పథకాలు

పునరావృతం కాకుండా ఉండేందుకు ఈ కొత్త విధానం ఉపయుక్తమవుతుంది. డిజిటల్ హెల్త్ కార్డుల ద్వారా సేవలను అందించడం వల్ల పారదర్శకత పెరగడంతో పాటు సేవల వినియోగం సులభతరం అవుతుంది. మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాల్లో వైద్య శాఖలో సంస్కరణలు కూడా కీలకంగా నిలిచాయి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సేవల నాణ్యతను మెరుగుపరచడం, నిధుల వినియోగాన్ని సమర్థవంతంగా చేయడం, ఔషధాలు, శస్త్రచికిత్స సామగ్రి కొనుగోళ్లను వేగవంతం చేయడం వంటి అంశాలపై దృష్టి పెట్టడం ఆరోగ్య వ్యవస్థ బలోపేతానికి దోహదపడుతుంది. స్వయంప్రతిపత్తి గల వ్యవస్థలను ప్రభుత్వ విభాగ హోదాకు తీసుకురావడం ద్వారా పరిపాలనా సమర్థత పెరుగుతుందని భావిస్తున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వైద్య సేవల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించాల్సిన అవసరాన్ని కూడా ప్రభుత్వం గుర్తించినట్లు నిర్ణయాలు సూచిస్తున్నాయి. వైద్య సిబ్బందికి సకాలంలో వేతనాలు, అవసరమైన మౌలిక వసతులు, పరిపాలనా పునర్వ్యవస్థీకరణ వంటి చర్యలు అమలైతే ప్రజలకు అందే సేవలు మరింత మెరుగుపడతాయి. ఇది పరోక్షంగా ఉద్యోగులు, వారి కుటుంబాలకు కూడా నాణ్యమైన వైద్య సేవలను అందించడంలో సహాయపడుతుంది. ఇక మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీటి సరఫరా ఆధునీకరణ, మెట్రో స్వాధీనం వంటి ఇతర నిర్ణయాలు కూడా సమగ్ర పరిపాలనా దృక్పథాన్ని ప్రతిబింబిస్తున్నాయి. నగరాభివృద్ధి, రవాణా, నీటి సరఫరా వంటి రంగాల్లో తీసుకున్న నిర్ణయాలు దీర్ఘకాలిక ప్రణాళికను సూచిస్తున్నాయి. అలాగే బడ్జెట్ సమావేశాలు, జనగణన ఏర్పాట్లు వంటి పరిపాలనా అంశాలపై ముందస్తు ప్రణాళిక చేయడం ప్రభుత్వ వ్యవస్థలో క్రమబద్ధతను చూపిస్తుంది. మొత్తంగా చూసినప్పుడు ఉద్యోగుల సంక్షేమాన్ని



కేంద్రీకరించి రూపొందించిన ఆరోగ్య, బీమా పథకాలు పరిపాలనా బాధ్యతను ప్రతిబింబిస్తున్నాయి. ఉద్యోగులు భద్రంగా ఉంటే పరిపాలనా వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుందనే భావనతో ప్రభుత్వం ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు కనిపిస్తోంది. ఆర్థిక భద్రత, వైద్య భరోసా, కుటుంబ రక్షణ అనే మూడు ప్రధాన అంశాలను సమన్వయం చేస్తూ రూపొందించిన ఈ పథకాలు సక్రమంగా అమలైతే ఉద్యోగ వర్గాల్లో విశ్వాసం పెరగడమే కాకుండా సంక్షేమ పరిపాలనకు ఒక నమూనాగా నిలిచే అవకాశముంది.

# ఏ దేశమైనా ఆటలాడాలని చూస్తే భారీ టారిఫ్ విధిస్తాం: ట్రంప్

**సుప్రీంకోర్టు తీర్పును అలుసుగా తీసుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరిక**

**సుప్రీంకోర్టు తనకు తెలియకుండానే మరిన్ని అధికారాలు కట్టబెట్టిందని వ్యాఖ్య**

**దశాబ్దాలుగా కొన్ని దేశాలు అమెరికాను కొల్లగొట్టాయని ఆరోపణ**

వివిధ దేశాలపై డొనాల్డ్ ట్రంప్ విధించిన అదనపు సుంకాలను అమెరికా సుప్రీంకోర్టు తప్పుబట్టిన విషయం తెలిసిందే. అమెరికా కాంగ్రెస్ అనుమతి లేకుండా వేసిన ఈ సుంకాలు చెల్లవని తీర్పు వెలువరించింది. ఈ తీర్పుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పందించారు. సుప్రీంకోర్టు తీర్పును అలుసుగా తీసుకుని ఏ దేశమైనా ఆటలాడాలని చూస్తే భారీ టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించారు. సుప్రీంకోర్టు ఈ తీర్పు ద్వారా తెలియకుండానే తనకు మరిన్ని అధికారాలు కట్టబెట్టిందని వ్యాఖ్యానించారు. కొన్ని దేశాలు అమెరికాను దశాబ్దాలుగా కొల్లగొట్టాయని ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పును ఆధారంగా చేసుకుని, ఇష్టానుసారం వ్యవహరించాలని చూస్తే ఇటీవల అంగీకరించిన సుంకాల కంటే భారీగా ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన తన ట్రూత్ సోషల్ మీడియాలో ఈ హెచ్చరిక జారీ చేశారు. అంతర్జాతీయ అత్యయిక ఆర్థిక అధికారాల చట్టంను ఉపయోగించి డొనాల్డ్ ట్రంప్ తన మాట వినని వివిధ దేశాలపై అధిక పన్ను విధించారు. ట్రంప్ అధిక సుంకాలకు అమెరికా కాంగ్రెస్ ఆమోదం లేదు. టారిఫ్ అంశం సుప్రీంకోర్టుకు వెళ్లగా, ట్రంప్ తీరును తప్పుబట్టింది. ఆయన నిర్ణయానికి వ్యతిరేకంగా తీర్పు వెలువరించింది.



# హౌసింగ్ బోర్డు భూములకు భారీ ధరలు

**గచ్చిబౌలిలో చదరపు గజం రూ.1.76 లక్షలకు రికార్డు**

**కూకట్‌పల్లి బాలాజీ నగర్‌లో రూ.1.64 లక్షలకు విక్రయం**

**వేలంలో ప్లాట్లకు తీవ్ర పోటీ, 50 మంది బిడ్డర్ల పాల్గొనడం**

**ఎంఐజీ, హెచ్‌ఐజీ ప్లాట్లపై అధిక డిమాండ్ నమోదు**

**మొత్తం విక్రయాల ద్వారా రూ.34.27 కోట్ల ఆదాయం**

హైదరాబాద్: నగరంలోని హౌసింగ్ బోర్డు భూములకు మరోసారి భారీ ధరలు పలికాయి. గచ్చిబౌలి ప్రాంతంలో చదరపు గజం రూ.1.76 లక్షల వరకు ధర నమోదవగా, కూకట్‌పల్లి బాలాజీ నగర్‌లో చదరపు గజం రూ.1.64 లక్షలకు ప్లాట్ విక్రయమైంది. నగరంలోని గచ్చిబౌలి, భౌరంపేట్, బాలాజీ నగర్, చింతల్ తదితర ప్రాంతాల్లోని భూములను బహిరంగ వేలం ద్వారా విక్రయించేందుకు హౌసింగ్ బోర్డు ఈ నెల 9న నోటిఫికేషన్ జారీ చేసింది. కేపీహెచ్‌బీ హౌసింగ్ బోర్డు కమ్యూనిటీ హాల్‌లో సోమవారం నిర్వహించిన వేలం పాటలో సుమారు 50 మంది బిడ్డర్లు పాల్గొని ప్లాట్లను దక్కించుకునేందుకు తీవ్రంగా పోటీ పడ్డారు. విక్రయించిన వాటిలో బౌరంపేట భూమితో పాటు బాచుపల్లిలోని ఒక ఫ్లాట్‌ను మినహాయించి మిగిలినవి ఎంఐజీ, హెచ్‌ఐజీ కేటగిరీలకు చెందిన ప్లాట్లు కావడంతో కొనుగోలుదారుల ఆసక్తి ఎక్కువగా కనిపించింది. గచ్చిబౌలిలో 263 చదరపు గజాల విస్తీర్ణం ఉన్న ప్లాట్‌కు కనీస ధరను చదరపు గజానికి రూ.50 వేలుగా నిర్ణయించి వేలం నిర్వహించగా, పోటీ కారణంగా చివరకు అది చదరపు గజానికి రూ.1.76 లక్షలకు అమ్ముడైంది. అదేవిధంగా కూకట్‌పల్లి బాలాజీ నగర్‌లో 266 చదరపు గజాల ప్లాట్ చదరపు గజం రూ.1.64 లక్షలకు కొనుగోలు



చేయబడింది. చింతల్ ప్రాంతంలోని ఓపెన్ ప్లాట్లు కూడా మంచి డిమాండ్‌తో చదరపు గజం రూ.84 వేలు, రూ.74 వేల ధరలతో అమ్ముడయ్యాయి. నిజాంపేటలోని సిద్ధి ప్లాట్‌కు కనీస ధర రూ.15 లక్షలుగా నిర్ణయించగా, వేలంలో అది రూ.17.70 లక్షలకు విక్రయమైంది. గచ్చిబౌలిలోని మరో ప్లాట్ చదరపు గజం లక్ష రూపాయలు పలికింది. అలాగే బౌరంపేటలో 2,600 చదరపు గజాల విస్తీర్ణం గల భూమి చదరపు గజం రూ.61 వేల ధరకు అమ్ముడైంది. మొత్తంగా సోమవారం నిర్వహించిన భూముల వేలం ద్వారా హౌసింగ్ బోర్డుకు రూ.34.27 కోట్ల మేర ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. నగరంలో కీలక ప్రాంతాల్లో భూములపై పెరుగుతున్న డిమాండ్‌కు ఈ వేలం ఫలితాలు స్పష్టమైన సంకేతంగా నిలిచాయి.

# ప్రేమ పెళ్లికి పేరెంట్స్ గ్రీన్ సిగ్నల్ తప్పనిసరి!..

## గుజరాత్ సర్కార్ సంచలన ప్రతిపాదన

**గుజరాత్‌లో ప్రేమ వివాహాలకు కొత్త నిబంధన**

**ఇకపై రిజిస్టర్ మ్యారేజ్‌కు తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరి**

**మోసపూరిత పెళ్లిళ్లను అడ్డుకోవడమే లక్ష్యమన్న ప్రభుత్వం**

**సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధమంటున్న న్యాయ నిపుణులు**

**ప్రస్తుతం ప్రతిపాదన దశలోనే ఉన్న కొత్త వివాహ చట్టం**

గుజరాత్‌లో ప్రేమ వివాహం చేసుకోవాలనుకునే జంటలకు రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన ప్రతిపాదనను ముందుకు తెచ్చింది. రిజిస్టర్ మ్యారేజ్ చేసుకోవాలంటే ఇకపై తప్పనిసరిగా తల్లిదండ్రుల అనుమతి ఉండాలనే నిబంధనను తీసుకురావాలని యోచిస్తోంది. ఈ మేరకు 'వివాహ రిజిస్ట్రేషన్ చట్టం'లో మార్పులు చేయనుంది. ఇది అమల్లోకి వస్తే, తల్లిదండ్రులకు తెలియకుండా పెళ్లి చేసుకోవడం సాధ్యం కాదు. ప్రతిపాదిత సవరణల ప్రకారం పెళ్లి చేసుకునే జంట తమ తల్లిదండ్రులకు ఈ విషయం చెప్పారో, లేదో దరఖాస్తులో స్పష్టంగా పేర్కొనాలి. దరఖాస్తు అందిన 10 రోజుల్లో అసిస్టెంట్ రిజిస్ట్రార్ స్వయంగా వధూవరుల తల్లిదండ్రులకు నోటీసులు పంపుతారు. దరఖాస్తుతో పాటు తల్లిదండ్రుల ఆధార్ వివరాలు కూడా జతచేయాలి. ఈ ప్రక్రియ పూర్తయిన 30 రోజుల తర్వాతే వివాహ ధ్రువీకరణ పత్రం జారీ చేస్తారు. ఈ నిబంధనల వెనుక ఉన్న ఉద్దేశాన్ని రాష్ట్ర హోం మంత్రి హర్ష్ సంఘ్వీ అసెంబ్లీలో వివరించారు. "ప్రేమ పేరుతో జరిగే మోసాలను అరికట్టడం, అమాయక యువతులు 'లవ్ జిహాద్' బారిన పడకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యం. మోసపూరిత వివాహాలు సామాజిక వ్యవస్థను చెదపురుగుల్లా నాశనం చేస్తున్నాయి" అని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, ప్రభుత్వ ప్రతిపాదన రాజ్యాంగ విరుద్ధమని, న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గతంలో 'హాదియా కేసు'లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వారు గుర్తుచేస్తున్నారు. నచ్చిన వ్యక్తిని పెళ్లి చేసుకోవడం అనేది ప్రాథమిక హక్కు అని, ఇందులో తల్లిదండ్రులు గానీ, ప్రభుత్వం గానీ జోక్యం చేసుకోరాదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ కొత్త రూల్స్ వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తాయని సోషల్ మీడియాలోనూ విమర్శలు వస్తున్నాయి. ప్రస్తుతం ఈ నిబంధనలు కేవలం ప్రతిపాదన దశలోనే ఉన్నాయి. దీనిపై ప్రభుత్వం 30 రోజుల పాటు ప్రజల నుంచి అభిప్రాయాలు, అభ్యంతరాలు స్వీకరించనుంది. అనంతరం తుది నిర్ణయం తీసుకుంటుంది. ఒకవేళ ఈ ప్రతిపాదన చట్టరూపం దాల్చితే, దీనిని కోర్టులో సవాలు చేసే

# హైదరాబాద్‌లో 'హెల్మెట్ బ్యాంక్'.. పోలీసుల వినూత్న కార్యక్రమం

**హెల్మెట్ లేని వాహనదారుల కోసం 'హెల్మెట్ బ్యాంక్'**

**జరిమానాకు బదులుగా అక్కడికక్కడే హెల్మెట్ అందిస్తున్న పోలీసులు**

**24 గంటల్లో కొత్తది కొని, తీసుకున్న హెల్మెట్‌ను తిరిగివ్వాలి**

**మల్కాజిగిరిలో కార్యక్రమాన్ని ప్రారంభించిన ట్రాఫిక్ పోలీసులు**

**పోలీసుల చొరవపై సోషల్ మీడియాలో ప్రశంసలు**

హెల్మెట్ లేకుండా బైక్‌పై వెళ్తుంటే జరిమానా విధించడం సాధారణం. కానీ, హైదరాబాద్‌లోని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పోలీసులు దీనికి భిన్నంగా ఓ కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాహనదారుల ప్రాణ రక్షణే లక్ష్యంగా 'హెల్మెట్ బ్యాంక్' పేరుతో వినూత్న చొరవ తీసుకున్నారు. దీని కింద హెల్మెట్ లేని వారికి జరిమానా వేయకుండా అక్కడికక్కడే ఒక హెల్మెట్‌ను అందిస్తున్నారు. సోమవారం సంగీత్ చౌరస్తాలో మల్కాజిగిరి ట్రాఫిక్ డీసీపీ రాహుల్ రెడ్డి ఈ



కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ విధానంలో హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారిని ఆపి, వారి పేరు, ఫోన్ నంబర్, వాహనం వివరాలు నమోదు చేసుకుంటారు. అనంతరం వారికి 'హెల్మెట్ బ్యాంక్' నుంచి ఒక హెల్మెట్ అందించి పంపిస్తారు. అయితే, 24 గంటల్లోగా వారు సొంతంగా కొత్త హెల్మెట్ కొనుగోలు చేసి, పోలీసుల వద్ద తీసుకున్న హెల్మెట్‌ను తిరిగి అప్పగించాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా డీసీపీ రాహుల్ రెడ్డి మాట్లాడుతూ "హెల్మెట్ ధరించడం బరువు కాదు, అదొక బాధ్యత. చిన్న పొరపాటు వల్ల ప్రమాదం జరిగితే ఆ కుటుంబం రోడ్డున పడుతుంది. అందుకే జరిమానాల కన్నా, వాహనదారుల్లో మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం" అని తెలిపారు. మల్కాజిగిరి జోన్‌లోని అన్ని ప్రధాన కూడళ్లలో ఈ హెల్మెట్ బ్యాంకులు అందుబాటులో ఉంటాయని ఆయన వివరించారు. పోలీసుల ఈ కొత్త ప్రయత్నంపై సోషల్ మీడియాలో ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.




# తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖరారు

**మార్చి 16 నుంచి 30 వరకు జరగనున్న సమావేశాలు**

**మార్చి 16న ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం**

**మార్చి 20న బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీలో నిర్ణయం**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. మార్చి 16 నుంచి 30వ తేదీ వరకు సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో నిన్న జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మేరకు షెడ్యూల్‌ను ఖరారు చేశారు.

సమావేశాల తొలిరోజైన మార్చి 16న ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రసంగిస్తారు. అనంతరం మార్చి 17, 18 తేదీల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుపుతారు. మార్చి 20వ తేదీన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టనున్నారు.

# హైదరాబాద్ మెట్రో రైలుపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం

**హైదరాబాద్ మెట్రోను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని నిర్ణయం**

**ఎల్ అండ్ టీతో సూత్రప్రాయంగా గత ఏడాది ఒప్పందం**

**రూ.13 వేల కోట్ల రుణాలను బదలాయించుకోనున్న ప్రభుత్వం**

హైదరాబాద్ మెట్రో రైలుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. మెట్రో రైలును ఎల్ అండ్ టీ నుంచి పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని మంత్రివర్గం ఈరోజు నిర్ణయించింది. మెట్రో రైలు స్వాధీనంపై ఇదివరకే ప్రభుత్వం ప్రకటన చేసింది. స్వాధీనం చేసుకునే ప్రక్రియను పర్యవేక్షించడానికి మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్, జూపల్లి కృష్ణారావులతో ఈ ఉపసంఘాన్ని నియమించింది. గత సంవత్సరం సూత్రప్రాయంగా జరిగిన ఒప్పందంలో ఎల్ అండ్ టీకి రూ.2 వేల కోట్ల ఈక్విటీని ఏకమొత్తంగా చెల్లించాలని, రూ.13 వేల కోట్ల రుణాలను ప్రభుత్వం బదలాయించుకోవాలని అవగాహనకు వచ్చాయి. నాటి నుంచి స్వాధీన ప్రక్రియ ప్రారంభమైంది.

# రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

సీసీ కెమెరాలు, గోడ గడియారాలు ఏర్పాటు చేశారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేశారు. నకిలీ చర్యలు, అక్రమాలను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలు కూడా సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. పరీక్షల సమయంలో విద్యార్థుల్లో ఒత్తిడి, ఆందోళన, మానసిక ఆవేదన వంటి సమస్యలను తగ్గించేందుకు ప్రత్యేక హెల్ప్‌లైన్ నెంబర్లు 14416, 80693 91416 అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. అవసరమైతే విద్యార్థులు ఈ నెంబర్లకు ఫోన్ చేసి కౌన్సెలింగ్ సేవలు పొందవచ్చని సూచించారు. ఇక రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. గురుకులాల మౌలిక వసతులను మెరుగుపర్చేందుకు ఒక్కో విద్యాసంస్థకు సుమారు రూ.50 కోట్ల వరకు కేటాయించే దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులు కల్పించడమే లక్ష్యంగా పరిపాలనాపరమైన మార్పులు చేపడుతున్నట్లు వెల్లడించారు.

# జనగణన 2027కు 33 ప్రశ్నల ప్రశ్నావళి ఆమోదం

అంచనాలు వేయడం సాధ్యమవుతుంది. జనగణన గణాంకాలు ప్రభుత్వ విధానాల రూపకల్పనలో అత్యంత ప్రామాణికంగా ఉపయోగపడతాయి. అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, రిజర్వేషన్ల అమలు, డీలిమిటేషన్ వంటి కీలక నిర్ణయాలన్నీ ఈ గణాంకాల ఆధారంగానే రూపొందుతాయి. అందువల్ల జనగణన ప్రక్రియను ప్రభుత్వం అత్యంత ప్రాముఖ్యంతో చేపడుతోంది. దేశంలో చివరిసారిగా 2011లో జనగణన నిర్వహించబడింది. 2021లో జరగాల్సిన జనగణన కోవిడ్19 ప్రభావంతో వాయిదా పడింది. తాజాగా ప్రారంభమైన సెన్సెస్2027లో ఆధునిక సాంకేతికతకు ప్రాధాన్యం ఇస్తూ ఎన్యూమరేటర్లు తమ మొబైల్ ఫోన్ల ద్వారా వివరాలను సేకరించనున్నారు. ప్రత్యేక యాప్ లేదా పోర్టల్ ద్వారా ప్రశ్నలకు సమాధానాలను నమోదు చేసి డిజిటల్ డేటా సేకరణ చేపడతారు. దీంతో ప్రక్రియ వేగవంతం కావడంతో పాటు గణాంకాల ఖచ్చితత్వం కూడా మెరుగుపడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

# ర్యాపిడో ప్రయాణం ప్రాణాలను బలిగొన్న ప్రమాదం

హాజరై అక్కడి నుంచి పంజాగుట్ట వైపు వెళ్లేందుకు ర్యాపిడో బుక్ చేసుకుంది. సంతోష్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న సయ్యద్ హుస్సేన్ (40) ఉదయం విధులు ముగించుకున్న అనంతరం అదనపు ఆదాయం కోసం ర్యాపిడో విధుల్లోకి చేరాడు. మెహిదీపట్నంలో అక్షితను బైక్‌పై ఎక్కించుకుని పంజాగుట్ట వైపు ప్రయాణం ప్రారంభించాడు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్1లోని వెంగళరావు పార్క్ టర్నింగ్ వద్దకు చేరుకున్న సమయంలో మితిమీరిన వేగంతో వెనుక నుంచి దూసుకొచ్చిన వాటర్ ట్యాంకర్ వారి బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఢీకొట్టిన దెబ్బకు ఇద్దరూ రోడ్డుపై కిందపడగా, ట్యాంకర్ వెనుక చక్రాలు వారిపై నుంచి వెళ్లడంతో అక్షిత అక్కడికక్కడే మృతి చెందింది. తీవ్ర గాయాలతో ఉన్న హుస్సేన్‌ను వెంటనే నిమ్స్‌కు తరలించగా, చికిత్స పొందుతూ కొద్దిసేపటికే ఆయన కూడా కన్నుమూశాడు. తెల్లారితే దుబాయ్ వెళ్లే ఆనందంలో ఉన్న యువతి కలలు క్షణాల్లో చెదిరిపోగా, విధులు ముగించుకుని ఇంటికి వెళ్లాల్సిన హుస్సేన్ చివరి ప్రయాణం ఇదే కావడం కుటుంబ సభ్యులను శోకసంద్రంలో ముంచింది. ప్రమాదానికి కారణమైన బంజారాహిల్స్ ఇబ్రహీంనగర్‌కు చెందిన ట్యాంకర్ డ్రైవర్ ఖాజాపాషా (30)ను పోలీసులు అదుపులోకి తీసుకుని హత్యాయత్నం కింద కేసు నమోదు చేశారు. సంఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటన నగరంలో అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ ఎంత ప్రమాదకరమో మరోసారి స్పష్టంచేసింది. ఒక్క క్షణం నిర్లక్ష్యం రెండు ప్రాణాలను బలి తీసుకోవడంతో పాటు రెండు కుటుంబాలను విషాదంలో ముంచిందని పోలీసులు పేర్కొన్నారు.

# "ఎన్నా చెరువు" కంచె నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

## స్థానిక కాలనీవాసులకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించేలా చెరువును సుందరీకరించాలని అధికారులకు ఆదేశం



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి23(వాయిస్ టుడే): 132 - జీడిమెట్ల డివిజన్ "ఎన్నా చెరువు" కంచే నిర్మాణ పనులను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిశీలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... చెరువు పైవున్న రోడ్డును స్థానిక కాలనీ వాసులకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేసి, రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను పక్కకు మార్చి కంచె నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.చెరువులో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే మురుగు కలవకుండా ప్రత్యామ్నాయ మార్గాలను చర్యలను చేపట్టి ఎన్నా చెరువులో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేసే విధంగా చెరువును సుందరీకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ రామకృష్ణ, డిఈ వీరారెడ్డి, ఏఈఈ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్యను పరిష్కరించండి

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి23(వాయిస్ టుడే) : ప్రజావాని సందర్భంగా సిపిఐ నాయకులు ఐడిపిఎల్ లోని వాటర్ వర్క్స్ కార్యాలయంలో నీటి సమస్యపై వినతి పత్రం ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ మండలం పరిధిలో మంచి నీటి సరఫరా గతంలో నిర్ధిష్ట సమయంలో సరఫరా జరిగేదని కానీ గత కొన్ని వారాలుగా సమయపాలన పాటించకుండా ఇష్ట రితిన విడుదల చేస్తున్నారని దీని వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.అదే విధంగా గతంలో గంటన్నర,రెండు గంటలు నీటిని సరఫరా చేస్తే నేడు కేవలం అర్ధగంట మాత్రమే విడుదల చేస్తున్నారాని దీని వల్ల ప్రజలు నీటి కొరతతో ఇబ్బందులకు గురవుతున్నారని కావున వెంటనే పైన పేర్కొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. జనరల్ మేనేజర్ మాధవి వచ్చే వారం లోపు సమస్యను పరిష్కరిస్తానని అన్నారు లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని సిపిఐ నాయకులు అధికారికి చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మండలం కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శి రాములు,శాఖ కార్యదర్శి సహదేవ రెడ్డి, వెంకటేష్,ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు,మాజీ కౌన్సిలర్ నర్సయ్య,సిపిఐ నాయకులు మల్లేష్,యాదయ్య,బాబు,శ్రీను,ఇమామ్,రాజేశ్వర్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సెక్యూరిటీ గార్డ్ కార్మికురాలికి రావలసిన వేత్తనం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి23(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలోని "ఎస్ ఆర్ ఎఫ్" సెక్యూరిటీ కంపెనీ లో సెక్యూరిటీ గాడ్స్ గా గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్నా, మహిళా సెక్యూరిటీ సరిత కార్మికురాలు, కొన్ని అనివార్య కారణాలవల్ల డ్యూటీ మానేయడం జరిగింది... మహిళా సెక్యూరిటీ సరితకి రావలసిన గత సంవత్సరం 2025లో సెప్టెంబర్ నెల మొత్తం వేతనం19500/-" రూపాయలు ఇవ్వాల్సి ఉండగా, ఎస్ ఆర్ ఎఫ్, సెక్యూరిటీ మేనేజ్మెంట్ మహిళా సెక్యూరిటీ కి వేత్తనం ఇవ్వకుండా మహిళా సెక్యూరిటీ అని చూడకుండా కార్మికురాళ్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ పంపించేవాడు. సెక్యూరిటీ కార్మికురాలికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి సెక్యూరిటీ మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ మహిళా కార్మికురాలు కి జరిగిన అన్యాయం గురించి వివరించారు, వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "ఎస్ ఆర్ ఎఫ్" సెక్యూరిటీ మేనేజ్ మెంట్ దగ్గరికి వెళ్లి మహిళ సెక్యూరిటీ సరిత కి, గత సంవత్సరం "19500" వేత్తనం రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి, కార్మికురాలు సరితకి రావాల్సిన వేత్తనం ఇప్పించడం జరిగింది.

# జిన్నారం సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ శ్రేణులు




పటాన్ చెరు (వాయిస్ టుడే) : జిన్నారం మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డు సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం జిన్నారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పురపాలక సంఘం తొలి పాలకవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక బిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు మండల పరిషత్ గా ఉన్న జిన్నారం నేడు మున్సిపల్ గా మారడం జరిగిందని.. ఇందుకు అనుగుణంగా ప్రతి వార్డు అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీల అభివృద్ధి కోసం 15 కోట్ల రూపాయల చొప్పున నిధులు సిద్ధంగా ఉన్నాయని.. అతి త్వరలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు మాట్లాడాలని.. తదనంతరం ప్రజాసేవ లక్ష్యంగా పనిచేయాలని ప్రజాప్రతితులకు సూచించారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తూ.. మున్సిపాలిటీని అభివృద్ధికి ప్రత్యేకగా తీర్చిదిద్దాలని విన్నవించారు. అభివృద్ధి పనులు.. సమస్యల పరిష్కార అంశంలో తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. అనంతరం పాలకవర్గం సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, కమిషనర్ తిరుపతి, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈనెల 26 రవీంద్రభారతిలో జరిగే తెలంగాణ రాష్ట్ర మరుగుజ్జుల సంఘం 25వ రజకోత్సవ



పటాన్ చెరు (వాయిస్ టుడే) : ఈనెల 26 రవీంద్రభారతిలో జరిగే తెలంగాణ రాష్ట్ర మరుగుజ్జుల సంఘం 25వ రజకోత్సవ కార్యక్రమానికి తెలంగాణ మస్కులర్ డిస్ట్రోఫీ అసోసియేషన్ TMDA రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడపతి రవికుమార్ని మరియు యువ చైతన్య ఇస్నాపూర్ దివ్యాంగుల సంఘం అధ్యక్షులు కంచిగారి మహేష్ కుమార్ వీరిద్దరిని ఆహ్వానించడానికి సంగం రాష్ట్ర అధ్యక్షులు జి.మల్లేష్ కోశాధికారి ఏ గణేష్ కార్యదర్శి ఎం సైదులు కార్యవర్గ సభ్యులు రావడం జరిగిందని TMDA రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమానికి మమ్మల్ని ఆహ్వానించడం సంతోషకరం, దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం 21 రకాల దివ్యాంగుల్లో మరుగుజ్జు దివ్యాంగులు ఎదుర్కొనే సమస్యలు చాలా ఉంటాయి. ముఖ్యంగా సమాజము మరుగుజ్జును చూడగానే వింతగా చూస్తారు వింతగా మాట్లాడుతారు. సమాజంలో నిత్యము ఎక్కిరింతలు అవహేళన మధ్య బతుకుతున్న మరుగుజ్జు దివ్యాంగులు అవన్నీ ఒడిదుడుకులు ఎదుర్కొంటూ ధైర్యంగా ముందుకెళ్లడం అభినందించదగ్గ విషయం, సంగారెడ్డి జిల్లాలో ఉండే మరుగుజ్జు దివ్యాంగులు కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. సంఘం సభ్యుల నుంచి నాకు చాలా సంవత్సరాలుగా పరిచయాలు ఉన్నాయి. వారు ఎక్కడ కనిపించిన ప్రేమగా ఆప్యాయతగా మాట్లాడతారు నేను ఎప్పుడు ఎక్కడ కలిచిన సోదర, సోదరి భావంతో చూస్తానని రవికుమార్ తెలిపారు.




# సీఎం కప్‌లో గీతం విద్యార్థికి మూడు బంగారు పతకాలు

## పికిల్ బాల్ పోటీలలో ప్రతిభ చాటిన బీ.ఆర్క్. విద్యార్థిని ఆశ్రిత రాజు

పటాన్ చెరు (వాయిస్ టుడే) : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని బీ.ఆర్క్. తొలి ఏడాది విద్యార్థిని ఆశ్రిత రాజు తెలంగాణ ముఖ్యమంత్రి కప్ 2025-26 పికిల్ బాల్ పోటీలలో ప్రతిభ చాటి మూడు బంగారు పతకాలను గెలుచుకుంది. సీఎం కప్ రెండో ఎడిషన్ తుది దశ పోటీలను ఫిబ్రవరి 20-21 తేదీలలో హైదరాబాదులోని లాల్ బహదూర్ శాస్త్రి స్టేడియంలో నిర్వహించారు. పికిల్ బాల్ ఉమెన్స్ సింగిల్స్, ఉమెన్స్ డబుల్స్, మిక్స్ డ్ డబుల్స్ పోటీలలో ఆశ్రిత నెగ్గి మూడు బంగారు పతకాలను కైవసం చేసుకుంది.

ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంటును తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ జనవరి 8 నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు నిర్వహిస్తోంది. ఈ ఛాంపియన్ షిప్ లో హ్యాండ్ బాల్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, బిలియర్డ్స్, ఫెన్సింగ్, లాన్ టెన్నిస్, పికిల్ బాల్ వంటి పోటీలను బహుళ-స్థాయి ఫార్మాట్ లో జరుపుతున్నారు. గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రారంభమై, తరువాత మండల, పట్టణ స్థానిక సంస్థల రౌండ్లను నిర్వహించారు. చివరిగా హైదరాబాదులో రాష్ట్ర స్థాయి ఫైనల్స్ నిర్వహిస్తున్నారు. ఆశ్రిత రాజు సాధించిన అద్భుతమైన విజయానికి గీతం నాయకత్వం అభినందనలు తెలియజేసింది. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ తదితరులు ఆమె అంకితభావం, క్రమశిక్షణ, క్రీడా నైపుణ్యాలను ప్రశంసించారు. భవిష్యత్తు పోటీలలో కూడా గొప్ప మైలు రాళ్ల కోసం కృషిచేయాలంటూ ఆమెను ప్రోత్సహించారు. గీతం కమ్యూనిటీ ఈ విజయం పట్ల అపారమైన గర్వాన్ని వ్యక్తం చేసింది. ఇటువంటి విజయాలు విద్యా నైపుణ్యంతో పాటు క్రీడా స్ఫూర్తి, జట్టు కృషి, సమగ్ర అభివృద్ధిని పెంపొందించడంలో విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తాయని పేర్కొంది.

# పాటి గ్రామంలో ఘనంగా మల్లన్న స్వామి జాతర

## ప్రజలపై భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి: కాట శ్రీనివాస్ గౌడ్



పటాన్‌చెరు (వాయిస్ టుడే) : ముత్తంగి డివిజన్ పరిధిలోని పాటి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం జాతర కార్యక్రమంలో పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు పాల్గొని శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు స్వామివారి ఆశీస్సులు అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆ మల్లికార్జున స్వామి ఆశీర్వాదం ప్రజల పైన ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్,రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్, మాజీ సర్పంచ్ రాము రాములు యాదవ్, గోపాల్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్,రాజు రెడ్డి శివానందం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ గ్రామ ప్రజలు, కురుమ సంఘం శ్రీనివాస్, కురుమ సంఘం సభ్యులు, పాటి గ్రామస్తులు పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా.. నిరంతరం వారికి అందుబాటులో ఉంటూ వారి నమ్మకాన్ని చూరగొనాలి

## గడ్డ పోతారం మున్సిపాలిటీ తొలి మున్సిపల్ పాలకవర్గం సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు (వాయిస్ టుడే) : ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలకు సేవ చేసే అవకాశం అతి కొద్ది మందికే లభిస్తుందని..ప్రజలు అందించిన ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాబోయే ఐదేళ్లపాటు ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని పాలకవర్గానికి సూచించారు. నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ప్రభుత్వం 15 కోట్ల రూపాయల చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగిందని..అతి త్వరలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా.. నిరంతరం వారికి అందుబాటులో ఉంటూ వారి నమ్మకాన్ని చూరగొనాలని కోరారు. మున్సిపల్ పరిధిలో గల హెట్రో పరిశ్రమ యాజమాన్యం ప్రభుత్వ అనుమతులు లేకుండా 12 ఎకరాల్లో నిర్మాణాలు చేస్తోందని..వెంటనే తొలగించేలా కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేయాలని సూచించారు. ఎమ్మెల్యే సూచనలకు అనుగుణంగా కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేశారు. హాజరైన ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ గద్దె సుష్మా, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, కమిషనర్ వెంకటరామయ్య, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ం

# ఒకేరోజు రెండు అనాధ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించిన MDR ఫౌండేషన్

## ఆర్థిక సహకారం అందించిన మాద్రి పృథ్వీరాజ్



పటాన్‌చెరు (వాయిస్ టుడే) : పటాన్ చెరు పట్టణంలోని ఫ్రీడమ్ పార్క్ వద్ద సుమారు 40 నుండి 45సంవత్సరాల వయస్సు గల ఒక యువకుడు నిస్సహాయ స్థితిలో కనిపించగా స్థానికులు అతడిని సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి మార్చగా చికిత్స పొందుతూ అతడు మరణించాడు. అలాగే పటాన్చెరు మండలం ముత్తంగి గ్రామంలోని చెరువు కట్ట వద్ద ఒక వృద్ధుడు మృతి చెందిన స్థితిలో కనిపించాడు. అతడిని వెంటనే ఆసుపత్రికి తరలించగా వైద్యులు మరణించినట్లు ధృవీకరించారు. అనంతరం పోలీసులు పంచనామా నిర్వహించి అతని వివరాల కోసం ప్రయత్నించినప్పటికీ ఎవరూ ముందుకు రాకపోవడంతో అనాధగా గుర్తించారు. ఈ నేపథ్యంలో ఇద్దరినీ తమ కుటుంబ సభ్యుల్లా భావించిన వీణ= ఫౌండేషన్ సభ్యులు మానవత్వంతో ముందుకు వచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమాన్ని వీణ= ఫౌండేషన్ అధ్యక్షుడు మధు ఆధ్వర్యంలో నిర్వహించగా, వీణ= ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ అంత్యక్రియల ఖర్చులకు ఆర్థిక సహకారం అందించారు. మానవత్వమే పరమావధిగా భావిస్తూ నిత్యం ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వీణ= ఫౌండేషన్ ను స్థానికులు అభినందిస్తున్నారు.



# పాటి మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు (వాయిస్ టుడే) : ముత్తంగి డివిజన్ పరిధిలోని పాటి గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, జాతర కార్యక్రమాల్లో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ మోటె సుమలత, గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మణ్, మాజీ కార్పొరేటర్ పుష్ప నగేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు కాంగ్రెస్ నేతలకు అప్పగింపా? సున్నం చెరువులో ఉద్రిక్తత

**- సున్నం చెరువు భూములపై కబ్జాల కలకలం... హైడ్రా అధికారులపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్ర ఆరోపణలు**

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 23(వాయిస్ టుడే): సున్నం చెరువు భూముల కబ్జాల ఆరోపణలపై స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. చెరువు పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ కాలనీ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాజీ కార్పొరేటర్ సభిహ గౌసుద్దిన్‌తో కలిసి సున్నం చెరువు అభివృద్ధి పనులను పరిశీలించారు. కబ్జాలకు హైడ్రా మద్దతు ఇస్తోందా?

పరిశీలన అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తీవ్ర ఆరోపణలు చేశారు. సున్నం చెరువులోని ప్రభుత్వ భూములను కబ్జాదారులకు వదిలేసి హైడ్రా అధికారులు ఫెన్సింగ్ వేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ భూములను కాంగ్రెస్ పెద్దలకు అప్పగించే విధంగా అధికారుల పని తీరు ఉందని ఆయన అన్నారు. అల్లాపూర్ సర్వే నెంబర్ 30లో ఉన్న ప్రభుత్వ భూమికి ఇరిగేషన్,



జీహెచ్‌ఎంసీ అధికారులు రూ.47 లక్షల వ్యయంతో ఫెన్సింగ్ వేసినప్పటికీ, ఆ ఫెన్సింగ్‌ను తొలగించి మళ్లీ హైడ్రా అధికారులు కోట్ల రూపాయల విలువైన భూములను కాంగ్రెస్ నేతలకు అప్పగించేందుకు కొత్త ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంలో ఉన్న ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.

అధికారుల ఏకపక్ష ధోరణి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు సమయం అడిగినా హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించడం లేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రభుత్వ కాలంలో హైదరాబాద్ చెరువులు, కుంటలను అభివృద్ధి చేశారని, మునిసిపల్ మంత్రిగా కల్వకుంట్ల తారక రామారావు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రజలకు తెలియకుండా లైట్లు కూడా వెలగనీయకుండా చేస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నిస్తే కేసులా? ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం, ఇబ్బందులకు గురిచేయడం రేవంత్ రెడ్డి సర్కార్ పనితనమా అని ఆయన ప్రశ్నించారు. 2017లో ప్రభుత్వ భూములను రక్షించేందుకు అధికారులు ఫెన్సింగ్ వేశారని, ఇప్పుడు కాంగ్రెస్ నేతలు అధికారులను అడ్డంగా పెట్టుకుని కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు.



## ట్రాఫిక్ నియంత్రణ కోసం స్వచ్ఛందంగా ముందుకు కదిలిన దేవేందర్ నగర్ జేఏసీ నాయకులు

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి23(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ : గాజులరామారం సర్కిల్ మహదేవపురం డివిజన్ దేవేందర్ నగర్ లో సోమవారం, శుక్రవారం రోజులలో జరుగుతున్న వారాంతపు సంత వల్ల సాయంత్రం వేళలో దేవేందర్ నగర్ చౌరస్తా నుండి రావినారాయణరెడ్డి నగర్ చౌరస్తా వరకు ట్రాఫిక్ జామ్ సమస్య ఏర్పడుతుంది. దీంతో అటువైపుగా రాకపోకలు సాగించే వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన దేవేందర్ నగర్ జేఏసీ నాయకులు సోమవారం మధ్యాహ్నం మూడు గంటల నుండి సంతకు విచ్చేస్తున్న వ్యాపారులకు జేఏసి నాయకులు నచ్చజెపుతూ రోడ్డుకు ఇరువైపులా ఎలాంటి సంత జరపవద్దని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందున్నటువంటి అంతర్గత రోడ్లలో సంతను ఏర్పాటుచేసుకోవాలని వ్యాపారులకు సూచించారు. దీంతో సానుకూలంగా స్పందించిన వ్యాపారులు రోడ్డుపై ట్రాఫిక్ జామ్ సమస్య ఏర్పడకుండా సంతను లోపలి దారులలోఏర్పాటు చేశారు. దీంతో జేఏసీ నాయకుల పనితీరుపై వాహనదారులు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు పీట్ల మల్లేష్, గౌరవాధ్యక్షులు పటేల్ గోపాల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి విట్టల్, మీడియా సెల్ కన్వీనర్ సుగ్రీవుడు ముదిరాజ్ , నాయకులు కూచిపూడి భాస్కర్, అంబాదాస్, మహిళా అధ్యక్షురాలు పూలమ్మ, ఉపాధ్యక్షురాలు సంధ్యారెడ్డి, మంజుల తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవంలో భాగంగా గోవర్ధనగిరి అలంకరణ

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: తెలంగాణాలో పవిత్ర పుణ్య క్షేత్రంగా దేదీప్యమానంగా వెలుగొందుతున్న యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహుని వార్షిక బ్రహ్మోత్సవాలు ఆలయంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. నేడు చతుర్వేదా పురాణ ఇతిహాస పారాయణం అనంతరం గోవర్ధనగిరిధారి అలంకారంలో బ్రహ్మోత్సవ మూర్తిగా భక్తులకు దర్శనమిచ్చాడు గోవర్ధనగిరి దారి అలంకారంలో స్వామి వారిని మేళ వాయిద్యాలతో ఆలయ తిరు మాడ వీధుల్లో సేవపై విహరింప జేసి వేదపండితులు మంత్రోచ్చారణ చేసి స్వామివారి చరిత్రను భక్తులకు అర్ధం అయ్యేవిధంగా వివరించారు. ఆనాడు అకాల వర్షాలతో భూమండలం అతలాకుతలం అయి గోవులను,గోపాలకులను రక్షించి కాపాడడానికి ఇంద్రునియొక్కగర్వాన్ని భంగం కలిగించడానికి ఈ అలంకారాన్ని ఆనాడు శ్రీకృష్ణ పరమాత్మ ప్రదర్శిస్తే ఈరోజు మనం స్వామివారిని దర్శించుకుని తరిస్తున్నామని ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు.



## హెల్మెట్స్ తప్పనిసరీ ధరించాలి

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: arrive&alive ప్రోగ్రాం లో భాగంగా స్థానిక గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల నందు యాదగిరిగుట్ట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎలగొండ కృష్ణ బైక్ రైడర్స్ వాహనం నడిపేటప్పుడు హెల్మెట్స్ ఎందుకు ధరించాలి, ఎటువంటి హెల్మెట్స్ ధరించాలి, ప్రమాద సమయంలో హెల్మెట్ వాడడం వల్ల ప్రమాదాల నుండి ఎలా ప్రాణాలు కాపాడుకోవాలి, హెల్మెట్ లేకపోవడం వల్ల జరిగే ప్రమాదాలు వాటి పర్యవసానాలు, ప్రైవేట్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ కి ఖర్చులు గురించి తెలియజేయడం జరిగింది. ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ లేకుండా పెట్రోల్ బంకులలో పెట్రోల్ ఇకనుంచి యాదాద్రి జిల్లా నందు కలెక్టర్ ఉత్తర్వులు మేరకు హెల్మెట్ అవగాహన కార్యక్రమాలు తదుపరి హెల్మెట్ లేకుండా పెట్రోల్ బంకులలో పెట్రోల్ పోయారని తెలియజేయడం జరిగింది.



## బహదూర్‌పల్లిలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవానికి హాజరైన కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి23(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్, బహదూర్‌పల్లి 294వ డివిజన్‌లో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం మరియు మహా జాతర మహోత్సవం కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి , బహదూర్‌పల్లి మాజీ సర్పంచ్ మైసి శ్రీనివాస్ ,అక్కినబోయిన కొమురయ్య యాదవ్, అక్కినబోయిన కుమార్ యాదవ్ , ఎల్లు సత్యనారాయణ, రంగయ్య, రాహుల్ దుడ్డు, నర్సింగ్ రావు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముసాపేట ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి కమిషనర్ జి. సృజనను కలిసిన కాంగ్రెస్ నాయకులు తూము వేణు



కూకట్‌పల్లి, ఫిబ్రవరి 23(వాయిస్ టుడే): మాదాపూర్‌లోని సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ న్యాక్ బిల్డింగ్‌లో నూతనంగా ఏర్పాటైన సంస్థ తొలి కమిషనర్‌గా జి.సృజన, ఐఏఎస్ బాధ్యతలు స్వీకరించిన శుభసందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు (బి బ్లాక్) తూము వేణు మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తూము వేణు ముసాపేట హెచ్‌పీ రోడ్‌లో నెలకొన్న రహదారి సమస్యలు, శానిటేషన్ లోపాలు, రోడ్డుపై వాడకంలో లేని వాహనాలు నిలిపివేయడం, అలాగే నిరంతరం జరుగుతున్న చెత్త పారవేత వంటి ప్రజా సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారిక లేఖతో వినతిపత్రం సమర్పిస్తూ, స్థానిక ప్రజలకు సౌకర్యం మరియు భద్రత కల్పించాలని కోరారు.

## బస్తీలు కాలనీలలో అసోసియేషన్లు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలి

**– టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**




కూకట్‌పల్లి, ఫిబ్రవరి 23(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని స్థానిక అసోసియేషన్లు కేవలం సంఘ కార్యకలాపాలకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రజా సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని డి. సంజీవయ్య కాలనీలోని అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు ఆదివారం కూకట్పల్లిలోని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం హేమ దుర్గా భవన్‌లో బండి రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం పొందారు. ఈ మేరకు ఆయన మాట్లాడిన బండి రమేష్, కాలనీల అభివృద్ధి కోసం స్థానిక సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రజలకు ఎదురయ్యే తాగునీరు, మురుగు నీరు, రహదారులు, విద్యుత్, పారిశుధ్యం వంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. అసోసియేషన్ నాయకత్వం ఐక్యంగా పనిచేస్తే కాలనీ అభివృద్ధి వేగవంతం అవుతుందని తెలిపారు. అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గంగా అధ్యక్షుడిగా ఆరెపుల సాయి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా మంత్రి వినోద్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లక్ష్మణ్, ట్రెజరర్‌గా అనిల్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, కార్మిక నేత థామస్ తదితరులు పాల్గొన్నారు. కొత్త కార్యవర్గానికి బండి రమేష్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు.

## పేదల ఇళ్ల కూల్చివేతపై ఆగ్రహం?

కూకట్ పల్లి, ఫిబ్రవరి 23(వాయిస్ టుడే) మూసీ నదిపై గాంధీ విగ్రహ నిర్మాణం పేరుతో 498 ఇళ్లను కూల్చివేయడంపై కూడా ఎమ్మెల్యే అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములు ఉన్న చోట విగ్రహాన్ని నిర్మిస్తే సమస్య ఏమిటని ప్రశ్నించారు. పేదల ఇళ్లను కూల్చి పెద్దలకు ఆస్తులు కూడబెట్టడమే హైడ్రా అధికారుల పనితనమా అని విమర్శించారు. హద్దులు మార్చినట్లేనా? సున్నం చెరువు అభివృద్ధి విషయంలో స్థానికులను తీసుకుని హైడ్రా కమిషనర్‌ను కలిసినప్పుడు గుట్ట వరకు ఎఫ్‌టిఎల్ స్థలాలను రక్షిస్తామని, మంచి రోడ్డు వేసి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు ఆ స్థలాన్ని చెరువు పరిధి నుంచి తప్పించి ఫెన్సింగ్ వేయడం ఎందుకని ప్రశ్నించారు. హద్దులు ఎలా మార్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సున్నం చెరువులో కాంగ్రెస్ పార్టీ నేతలు కబ్జాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని, హైడ్రా కమిషనర్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని పేదలను రోడ్డుపాలు చేయవద్దని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ ఘటనపై రాజకీయ వర్గాల్లో చర్చలు ముమ్మరమయ్యాయి. స్థానికులు మాత్రం సున్నం చెరువు భూముల రక్షణ కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## శ్రీ కన్యకా పరమేశ్వరి పునః ప్రతిష్ట మహా కుంభాభిషేక మహోత్సవాలు

**రెండవ రోజు స్థాపిత దేవత మంత్ర హవనములు**

**పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు**

సికింద్రాబాద్: ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ ఆవులమందలో నాలుగు శతాబ్దాల పురాతన శ్రీకన్యకాపర మేశ్వరి దేవస్థానంలోని దేవాలయాల జీర్ణోరణ పూర్వక పునఃప్రతిష్ట మహాకుం భాభిషేక మహోత్సవాలు కన్నుల పండుగగా ప్రారంభమయ్యాయి. ఐదు రోజులపాటు జరిగే పున ప్రతిష్ట కార్యక్రమం కమనీయంగా కొనసాగుతుందని ఈరోజు జరిగిన పూజా కార్యక్రమాలకు హంపి తీర్థ పీఠాధిపతి భారతీ తీర్థ శర్మ హాజరయ్యారని అన్నారు.. ఉదయం మంగళ వాయిద్యాల నడుమ స్వస్తివచనం, గోపూజ, చతుర్వేది స్వస్తి తదితర పూజలను చేశారు. సాయంత్రం యజ్ఞశాల సంస్కారం, నవగ్రహ, మాతృక, యోగిని, వాస్తు, క్షేత్రపాలక, బ్రహ్మాది మండల దేవతా స్థాపనాలు, కుండ సంస్కారం, అగ్నిప్రతిష్ట, ప్రధాన దేవతా, మంత్రహవనాలు, హారతి, మంత్రపుష్పములను నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాల పంపిణీ చేశారు. సికిం ద్రాబాద్ తదితర ప్రాంతాల నుంచి పెద్దఎత్తున వైశ్యులు పాల్గొన్నారు. నిన్నటి నుండి ప్రారంభమైన మన ప్రతిష్ట కార్యక్రమాలను పెద్ద ఎత్తున భక్తులు హాజరవుతున్నట్లు తెలిపారు. తెలంగాణలోనే అత్యంత పవిత్రంగా పున ప్రతిష్ట కార్యక్రమం జరుగుతున్నట్లు తెలిపారు. కోరికలు తీర్చే కొంగుబంగారంగా ఉన్న కన్యకా పరమేశ్వరి మాత ఆశీస్సులతో పాటు వివిధ రూపాలయాలకు చెందిన దేవతామూర్తుల ఆశీస్సులు తీసుకోవాలని ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమంలో అధ్యక్షులు-చందా బాలేందర్,సెక్రటరీ- తమ్మి వెంకటేష్, కోశాధికారి-మానసాని శరత్బాబు, ఉపాధ్యక్షులు-వీశంశెట్టి శ్రీనివాస్, అభివృద్ధి కమిటీ చైర్మన్ సోమ ఆనంద్,ప్రతిష్టాపన కమిటీ చైర్మన్-తమ్మన వేణు గోపాల్,ప్రతిష్టాపన కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ గంగిశెట్టి, సూర్యప్రకాష్లు వినోబా,మొగడంపల్లి ప్రసాద్,యమ ప్రశాంత్ సికిం ద్రాబాద్ తదితర ప్రాంతాల నుంచి పెద్దఎత్తున వైశ్యులు పాల్గొన్నారు.

# హెల్మెట్లు ధరించి ప్రాణాలను కాపాడుకోండి

**మల్కాజ్‌గిరి ట్రాఫిక్ డిసిపి**
**కె. రాహుల్ రెడ్డి**

**ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలోలో హెల్మెట్ బ్యాంక్ వినూత్న కార్యక్రమం**

సికింద్రాబాద్, ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే ప్రతినిధి): హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపే వారిని గుర్తించి, హెల్మెట్ బ్యాంక్ ద్వారా ఒక హెల్మెట్ అందజేసి, 24 గంటల్లో కొత్త హెల్మెట్ కొనుగోలు చేసి తిరిగి బ్యాంక్ కు హెల్మెట్ ఇచ్చేలా ఒక వినూత్న కార్యక్రమాన్ని మల్కాజ్‌గిరి ట్రాఫిక్ డిసిపి కె. రాహుల్ రెడ్డి ప్రారంభించారు. ఈ మేరకు తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డిజిపి శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు అరైవ్ అలైవ్' రోడ్ సేఫ్టీ కార్యక్రమం ఫేజ్-2లో రైడ్ సేఫ్, రైడ్ స్మార్ట్ అవగాహన లో భాగంగా గోపాలపురం ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ రవికుమార్



ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి ట్రాఫిక్ డిసిపి కే రాహుల్ రెడ్డి, అదనపు డిసిపి ఏ. శ్రీలక్ష్మి, ఏసిపి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ డిసిపి కె. రాహుల్ రెడ్డి మాట్లాడుతూ.. హెల్మెట్ ధరించడం ద్వారా రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలను కాపాడుకోవచ్చని, అదికంగా హెల్మెట్ లేని కారణంగానే మరణాలు సంభవిస్తున్నాయన్నారు. ప్రతి ఒక్క ద్విచక్ర వాహన దారుడు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. హెల్మెట్ లేని ద్విచక్ర వాహనదారులను ఆపుతూ కొత్త హెల్మెట్ ఇచ్చి పంపిస్తూ... 24గంటల తర్వాత హెల్మెట్ కొనుక్కొని మళ్ళీ ఇచ్చిన హెల్మెట్ తిరిగి ఇవ్వాలంటూ సూచించారు. చాలన్ వేయడం మాత్రమే తమ డ్యూటీ కాదని, వాహనదారుల ప్రాణాలకు రక్షణ కల్పించడం కూడా తమ డ్యూటీ అన్నారు. రోడ్డు భద్రతను పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. భవిష్యత్తులో బేగంపేట తదితర ప్రాంతాల్లో ను హెల్మెట్ బ్యాంక్ ను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎం.రవి కుమార్,ఎం నరసింహ ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాల మెరుగుతోనే ఉజ్వల భవిష్యత్

## ఆర్ బీవిఆర్ఆర్ మహిళా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ జె. అచ్యుత దేవి

హైదరాబాద్, ఫిబ్రవరి 23: విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకున్నప్పుడే భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని హెచ్ఎంవిఎస్ కార్యాదర్శి ప్రొఫెసర్ ముత్యం రెడ్డి అన్నారు. ఆర్ బివిఆర్ఆర్ మహిళా కళాశాల బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ జె. అచ్యుతదేవి మార్గదర్శకత్వంలో అండర్ -25 సమ్మిట్ రెండు రోజుల పాటు నారాయణగూడ లోని కళాశాలలో జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అచ్యుతదేవి మాట్లాడుతూ ప్రస్తుతం విద్యా, ఉపాధి రంగంలో నైపుణ్యాభివృద్ధి అనేది ఎంతో కీలకమైనదని విద్యార్థులు కొత్త విషయాలను నేర్చుకోవడంతో పాటు శోధనా సామర్థ్యాలను పెంచుకోవాలని సూచించారు. రోజురోజుకు శాస్త్రసాంకేతిక రంగాల్లో విస్తృతమవుతున్న అవకాశాలను ప్రొఫెషన్ విద్యార్థులు అందిపుచ్చుకోవాలని అన్నారు. నెగిటివ్ ఆలోచనలకు స్వస్తి చెప్పి గ్లోబల్ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమ కన్వీనర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అనిలాజ, కో కన్వీనర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సౌజన్య. అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్. అనూష, వైధికారెడ్డి, సుమతి, శ్రీచరిత, కెవిన్ నోయెల్, అరకులా లోకేష్, నిఖిల్, హితేష్, సూర్య దుబే, హాసిని, డిశాంత్, అనురాగ్ ముఖర్జీ, తదితరులు పాల్గొన్నారు.






## కుల దురహంకారంతో పసి పాపను చంపిన దోషులను శిక్షించాలి: ఐద్వా

ముషీరాబాద్, ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మెర మల్లన్న జాతర లో అన్నగారిన కులాలకు చెందినవారు, గుడిలోకి ప్రవేశించారనే కారణంతో ఒక కుటుంబంపై దాడి చేసి 2 నెలల పసికందును కాళ్లతో తన్ని ఆ పాపను చంపిన దోషులను కఠినంగా శిక్షించాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్. అరుణ జ్యోతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సుందరయ్య పార్కు వద్ద నిరసన తెలియజేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతు కుల దురహంకారం తలకెక్కిన కుల, మతోన్మాదులు తెలంగాణ రాష్ట్రంలో ఇటువంటి దాడులకు పాల్పడడం సిగ్గుచేటని దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలని లేని పక్షంలో ఐద్వా మహిళా సంఘం గా రాష్ట్ర వ్యాప్తంగా అందోళనలు చేపడతామన్నారు. ఈ ఘటన పోలీసుల సమక్షంలో నే జరిగినా పోలీసులు చోద్యం చూస్తూ నేరస్తుల పై కాక బాధితుల పైనే కేసులు పెట్టడం దుర్మార్గమని దోషులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర సహాయకార్యదర్శి బుగ్గవీటి సరళ, పి. ప్రభావతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండి. పద్మ, కె. నాగలక్ష్మి, ఎమ్. వినోధ, పి. శశికళ, వై. వరలక్ష్మి, ఎమి షబానా బేగం, రాష్ట్ర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## రజక (చాకలి) కులస్థుల పై దాడి చేసిన కులతత్వ దూరహంకారులను కఠినంగా శిక్షించాలి

### తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ

ముషీరాబాద్,ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే ప్రతినిధి): రజక (చాకలి) కులస్థుల పై దాడి చేసిన కులతత్వ దూరహంకారులను కఠినంగా శిక్షించాలనీ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం చిక్కడపల్లిలోని రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టియుజెఎసి రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ప్రఫుల్ రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కల్లెపు చంద్రశేఖర్ ప్రసాద్ లు మాట్లాడారు. క్రూరమైన దాడిని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ (టి యు జెఎసి) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. టికెట్ లేకుండా గుడిలోకి ప్రవేశించారనే సాకుతో రజక (చాకలి) కులస్థులు అయిన గణేష్, చంద్రకళ,మౌనికల పై గ్రామ సర్పంచ్ తుకారాం రెడ్డి నాయకత్వంలో సతీష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,మధు రెడ్డి మొదలగు వారు అగ్రకుల దురహంకారంతో భయంకరంగా దాడి చేసి కొట్టారనీ, రెండు నెలల పసిపాపను కాలుతో తొక్కి చంపారు. హంతకుల పై మర్డర్ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని టి యు టీజేసి డిమాండ్ చేస్తుందన్నారు. రాష్ట ప్రభుత్వం బాధితులకు అండగా నిలిచి తగు రక్షణను, నష్టపరిహారాన్ని అందించాలనీ,హంతకులను శిక్షించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. రాష్ట్రంలో రోజూ ఏదో ఒక చోట దళితబహుజనులపై అగ్రకులాల దాడులు, హత్యలు జరుగుతున్నాయన్నారు. గ్రామాలలో, బస్తీలో కుల వివక్షత అమలు జరుగుతుంది, కులదురహంకారం, కులతత్వ నీచ సంస్కృతి పథకం ప్రకారం పెంచి పోషించబడుతుందాని చెప్పారు. అందువల్ల దాడులు పెరుగుతున్నాయనీ,వీటిని అరికట్టడానికి తక్షణమే దళిత బహుజన ప్రజాస్వామిక శక్తులతో రాష్ట్ర ప్రభుత్వం చర్చించి తగు చర్యలు చేపట్టాలన్నారు.దాడులకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలతో పాటు వారి ఆస్తులను జప్తు చేసి బాధితులకు పంచడానికి అవసరమైన ప్రత్యేక చట్టం తీసుకురావాలనీ సూచించారు. అందుకోసం దళిత బహుజనులు ఐక్యమై పోరాడాలన్నారు. ఈ సమావేశంలో మోహన్ బైరాగి, పిడమర్తి లింగయ్య, యాదగిరి, ఈట్టే ప్రభాకర్, మల్లేష్, ఎన్,సాగర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సేవ చేయాలి పిలుపు

**కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లకు ఎంపీ వద్దిరాజు శుభాకాంక్షలు**




కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్లో తాజాగా విజయం సాధించిన భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన ఎనిమిది మంది కార్పొరేటర్లు సోమవారం మధ్యాహ్నం పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి పార్లమెంటరీ పార్టీ ఉపనేత, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఒక ప్రకటనలో నూతన కార్పొరేటర్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, రాజకీయాలకు అతీతంగా సేవాభావంతో పనిచేయాలని సూచించారు. స్థానిక సమస్యల పరిష్కారంలో నిబద్ధత, పారదర్శకత, అంకితభావం ప్రదర్శించాలని కోరారు.

ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కార్పొరేటర్లు తమ కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కున్నామునేని సాంబశివ రావు , మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ తదితర పార్టీ నాయకులు కార్పొరేటర్లను అభినందించారు. అనంతరం నూతన కార్పొరేటర్లను పూలమాలలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రజాభివృద్ధి, పారదర్శక పాలన దిశగా కృషి చేస్తామని కార్పొరేటర్లు ఈ సందర్భంగా తెలిపారు.



## కుమ్మెర ఘటనలో నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి

### తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ

హైదరాబాద్, ఫిబ్రవరి 23: రెండు నెలల చిన్నారి మృతి చెందిన కుమ్మెర ఘటనలో నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు నెలల శిశువు మరణానికి కారణమైన వారిపై ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణమని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనిపై జాతీయ మావన హక్కుల కమీషన్ కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



## దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 25న ఆందోళన పాటించనున్న బిఎంఎస్

ముషీరాబాద్, ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే ప్రతినిధి): వివిధ రంగాల పరిశ్రమల్లో కార్మికుల ఎదుర్కొంటున్న దీర్ఘకాల సమస్యల పరిష్కారానికై, కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకై దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 25 న ఆందోళనలు చేపట్టనున్నట్లు, ఆందోళన దినంగా పాటించినట్లు భారతీయ మజ్దూర్ సంఘ్ తెలంగాణ ప్రకటించింది. ఈ మేరకు సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో బిఎంఎస్ అఖిలభారత అధ్యక్షులు మల్లేశం తెలంగాణ ప్రధాన కార్యదర్శి తూర్పు రాంరెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ రాష్ట్ర కార్యదర్శి రమేష్ జిహెచ్ఎంసి యూనియన్ ప్రధాన కార్యదర్శి కృష్ణ ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై పలుమార్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకువచ్చిన ప్రభుత్వ నుండి తగిన స్థాయిలో స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంత్యోదయ భావనకు అనుగుణంగా అన్ని రంగాల్లో అన్ని వర్గాల కార్మికులకు కార్మిక చట్టాల కఠిన సమగ్రంగా అమలు జరగాలన్నారు. ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్ 2020 ఆక్యుపేషనల్ సేఫ్టీ హెల్త్ అండ్ వర్కింగ్ కండిషన్స్ కోడ్ లలో కార్మికుల ఆందోళనలు పరిష్కరించేలా సవరణలు జరపాలన్నారు. ఇండియన్ లేబర్ కాన్ఫరెన్సును తక్షణమే నిర్వహించి వివిధ త్రైపాక్షక కమిటీలను పునర్ వ్యవస్థీకరించి సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్మికులకు ఈపీఎఫ్ 95 కింద పెన్షన్ 1000 నుండి 7500 పెంచి ద్రవ్యోల్బణ బత్యం కల్పించాలన్నారు. ఈఎస్ఐ ఈపీఎఫ్ కవరేజీ పరిమితులను పెంచి మరింత బంద్ కార్మికులకు ప్రయోజనాలు కల్పించాలన్నారు. కాంట్రాక్ట్ కార్మిక వ్యవస్థను ఎత్తివేసి ఉద్యోగ భద్రతతో కూడిన హామీ ఉద్యోగాలు కల్పించాలన్నారు. దేశాభివృద్ధి, కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## భారీగా నకిలీ ఎస్కేఎఫ్ బేరింగ్స్ పట్టివేత







హైదరాబాద్, ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే ప్రతినిధి): నకిలీ బేరింగ్స్ అమ్ముతూ వినియోగదారులను తప్పుదోవ పట్టిస్తున్న షాపులపై పోలీసులు దాడులు చేపట్టారు. హైదరాబాద్ పోలీసులు సికింద్రాబాద్ రాణిగంజ్ ప్రాంతంలో నకిలీ బేరింగ్స్ విక్రయాలపై సంయుక్త దాడులు నిర్వహించారు. రాణిగంజ్ లోని ఎస్వీ టూల్ అండ్ బేరింగ్, గంజి కాంప్లెక్స్లో ఉన్న బేరింగ్ ఇంటర్నేషనల్, సికింద్రాబాద్ లోని ఏ-- జెడ్ మషినరీ స్టోర్ దుకాణాల్లో మహంకాళి పోలీస్ స్టేషన్ అధికారుల సహకారంతో ఈ దాడులు చేపట్టారు. దాడుల్లో సుమారు 1,987 నకిలీ బేరింగ్స్ ముక్కలు, 2,780 అవుటర్ బాక్స్ షీట్లు స్వా ధీ నం చేసుకున్నారు. ప్రముఖ బేరింగ్స్ తయారీ సంస్థ ఎస్కేఎఫ్ ఫిర్యాదు మేరకు ఎస్కెఎఫ్ పేరుతో నకిలీ బేరింగ్స్ విక్రయిస్తూ ఒక వైపు ఆసంస్థ పేరుకు భంగం కలిగిం చడంతో పాటు వినియోగ దారులకు నకిలీ బేరింగ్స్ విక్రయిస్తూ వారిని మోసం చేస్తున్నట్లు గుర్తించిన పోలీసులు, ఆయాషాపుల నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నాణ్యతపై అనుమానాలు, వినియోగదారుల ఫిర్యాదుల నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు.వినియోగదారుల రక్షణతో పాటు సంస్థ ప్రతిష్టను కాపాడడమే లక్ష్యమని వెల్లడించారు.



## కుమ్మెర జాతరలో రెండు నెలల పసికందు మృతి

### దోషులను వెంటనే అరెస్ట్ చేయాలి

### తెలంగాణ రాష్ట్ర బీసీ మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు గంగాపురం పద్మా గౌడ్ డిమాండ్

హైదరాబాద్, ఫిబ్రవరి 23: నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగిన కుమ్మెర జాతరలో దారుణ ఘటన చోటు చేసుకుంది. బీసీ చాకలి కులానికి చెందిన ఒక కుటుంబ సభ్యులపై కొంతమంది దుండగులు దాడికి పాల్పడ్డారు. జరిగిన తోపులాటలో రెండు నెలల పసికందు బేబీ తీవ్రంగా గాయపడి మృతి చెందింది. జాతరలో జరిగిన ఈ దాడి ఘటన తీవ్ర ఆందోళనకు గురి చేసింది. కుటుంబ సభ్యులను కాళ్లతో తన్ని తరిమిన ఘటనలో చిన్నారి ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండుగ వాతావరణంలో ఇలాంటి ఘటన జరగడం సమాజానికి తలవంచే విషయం అని పలువురు పేర్కొన్నారు. ఈ ఘటనపై స్పందించిన తెలంగాణ రాష్ట్ర బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగాపురం పద్మ గౌడ్ మాట్లాడుతూ.. దాడికి పాల్పడిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జాతీయ బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డమీది అనురాధ గౌడ్ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ జి. అనురాధ, స్టేట్ వర్క్ ప్రెసిడెంట్స్ బి. దివ్య, లక్ష్మీ సౌజన్య, రాష్ట్ర కార్యదర్శి వసంత చంద్రిక, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పద్మ తదితరులు కూడా ఈ ఘటనను ఖండిస్తూ దోషులకు కఠిన శిక్షలు విధించాలని ప్రభుత్వాన్ని కోరారు. బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించి, కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు.

# రైలు వినియోగదారులకు ఇంటి వద్దకే పార్శిల్ బుకింగ్, డెలివరీ

**దక్షిణ మధ్య రైల్వేలో ప్రప్రథమంగా 'రైల్ పార్శిల్ యాప్' ఆవిష్కరణ...**

**భారతీయ రైల్వేలలో హైదరాబాద్ డివిజన్లో అమలు చేయనున్న దక్షిణ మధ్య రైల్వే...**

సికింద్రాబాద్, ఫిబ్రవరి 24 (వాయిస్ టుడే ప్రతినిధి): రైలు వినియోగదారులకు ఇంటి వద్దకే పార్శిల్ బుకింగ్, డెలివరీ అందించే దిశగా దక్షిణ మధ్య రైల్వే పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించునుంది. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ లోని రైల్ నిలయం ఆడిటోరియంలో 'రైల్ పార్శిల్ లాజిస్టిక్స్'పై ఒక సమావేశాన్ని నేడు (మంగళవారం) నిర్వహించనుంది. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు. భారతీయ రైల్వేలలో రైళ్ల ద్వారా పార్శిల్లను రవాణా చేయడానికి ఎంచుకునే కస్టమర్లకు డోర్ టు డోర్ పార్శిల్ బుకింగ్, డెలివరీ సేవను అందించే లక్ష్యంతో ప్రప్రథమంగా 'రైల్ పార్శిల్ యాప్'ను ఆవిష్కరణ చేయనున్నారు.దీనితోపాటుగా , దక్షిణ మధ్య రైల్వేలో ఫ్రైట్ లాజిస్టిక్స్ మార్కెట్పై అధ్యయనం చేపట్టడానికి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐ.ఐ.ఎమ్), బెంగళూరుతో ఒక అవగాహన ఒప్పందం (ఏం.ఓ.యూ) పై సంతకం చేస్తుంది. భారతీయ రైల్వేలలో ఈ పైలట్ ప్రాజెక్టును అమలు చేస్తున్న దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని హైదరాబాద్ డివిజన్ మొదటి డివిజన్ అవుతుంది. రైల్ పార్సెల్ యాప్ అనేది ఫస్ట్ మైల్ (పికప్), మిడ్ మైల్ (రైల్వే ద్వారా రవాణా) మరియు లాస్ట్ మైల్ (డెలివరీ) సేవలను ఏకీ కృత ప్లాట్ఫామ్గా అనుసంధానించే సమగ్ర డిజిటల్ ప్లాట్ఫామ్. ఇది పార్శిల్ కదలికను సులభతరం చేస్తుంది, వేగంగా వినియోగదారులకు మరింత పారదర్శకంగా చేస్తుంది. నూతనం తరానికి నాంది పలుకుతూ రైల్ పార్సెల్ యాప్ పార్శిల్ సరుకులను బుకింగ్ చేయడానికి, ట్రాక్ చేయడానికి, నిర్వహించడానికి వన్-స్టాప్ వేదికగా ఉపయోగపడుతుంది. ఇది పరిశ్రమ, వ్యక్తులు, వ్యాపారాలు, లాజిస్టిక్స్ భాగస్వాములను ఒకే డిజిటల్ పర్యావరణ వ్యవస్థ కిందకు తీసుకురావడానికి రూపొందించబడింది. తద్వారా ఎండ్-టు-ఎండ్ రవాణా సౌలభ్యాన్ని నిర్ధారిస్తుంది.

### యాప్ యొక్క లక్షణాలు ప్రయోజనాలు..

ఆన్లైన్ బుకింగ్, డిజిటల్ చెల్లింపులు (ఆన్లైన్ బ్యాంకింగ్, డెబిట్/క్రెడిట్ కార్డులు.యూ. పి. ఐ మొదలైనవి), రైల్వే పార్శిల్ యొక్క వాస్తవ రవాణా స్థితిని తెలుసుకోవచ్చు, డోర్స్టెప్ పికప్ నుండి డోర్స్టెప్ డెలివరీ వరకు సజావుగా ఎండ్-టు-ఎండ్ సర్వీస్, పార్శిల్ హ్యాండ్లింగ్ యొక్క ప్రతి దశలో కస్టమర్ల మొబైల్ నంబర్కు ఆటోమేటెడ్ సందేశాలు పంపబడుతాయి. ఇంకా, దక్షిణ మధ్య రైల్వేకు బెంగళూరులోని ఐ.ఐ. ఏం వ్యూహాత్మక సహకారాన్ని అందించనుంది తద్వారా ఐ.ఐ.ఎమ్ బి సమగ్ర ఫ్రైట్ లాజిస్టిక్స్ మార్కెట్ అధ్యయనాన్ని చేపట్టి, జోన్ వ్యాప్తంగా సరుకు రవాణాలో రైల్వే వాటాను పెంచే లక్ష్యంతో డివిజన్ వారీగా వివరణాత్మక వ్యాపార ప్రణాళికలను అభివృద్ధి చేస్తుంది.




## కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి**

**సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్ డిమాండ్**

**కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా.. కలెక్టర్ కు వినతి పత్రం అందజేత**

హనుమకొండ,వాయిస్ టుడే: ఎన్నికల ముందు గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనాడు టిపీసిసి అధ్యక్షుని హోదాలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అందుకే ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ ఎన్.రవి కి అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ మల్టీ పర్పస్ విధానం తీసుకుని రావడం మూలంగా పాత కేటగిరీలను తొలగించి నైపుణ్యం లేని పనులు చేయాలని తీసుకొచ్చారని దీని ద్వారా అనేకమంది కార్మికులు ప్రాణాలు కోల్పోతున్న వీరి కుటుంబాలను అదుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని తెలిపారు. ప్రతి నెల 5వ తారీఖు లోపు వేతనాలు గ్రీన్ ఛానల్ ద్వారా ఇవ్వాలని రెండో పి.ఆర్.సి పరిధిలోకి గ్రామపంచాయతీ కార్మికులను తీసుకువచ్చి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అంతేకుండా వీరందరికీ ప్రమాద బీమా,ఈఎస్ఐ,పీఎఫ్ ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇవ్వాలని, గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. మల్టీపర్పస్ కాకుండా ఆన్లైన్ లో పేర్లు నమోదు చేయకుండా పనిచేస్తున్న వారికి గత 14 నెలలుగా జీతాలు లేకుండా పనిచేస్తున్నారని..తక్షణమే వీరికి వేతనాలు విడుదల చేసి ఇవ్వాలన్నారు. రాబోయే బడ్జెట్ సమావేశాలలోపు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని లేకపోతే సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.ఉప్పలయ్య,జిల్లా గౌరవ అధ్యక్షులు బొట్ల చక్రపాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె రామన్న,జిల్లా నాయకులు శనిగరపు పురుషోత్తం,బండ సాంబయ్య,భోగం రమేష్,కుమారస్వామి, శ్రీధర్,రాజు,ఏసుబ్,శ్రీనివాస్,కల్పన,సుశీల,ప్రమీల,రాధా,కవిత,రమ తో పాటు 80 మంది కార్మికులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రుల త్యాగాలను గుర్తుంచుకోవాలి

తొర్రూరు, ఫిబ్రవరి 23 వాయిస్ టుడే : తల్లిదండ్రుల త్యాగాలను సంతానం ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి అన్నారు.పిఎసిఎస్ మాజీ చైర్మన్ కాకిరాలహరి ప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని కాకిరాల అనసూర్యమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని సోమారం గ్రామంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. పదిమంది నిరుపేదల గృహ నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామస్తులకు వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిల్, ప్లేట్లను పంపిణీ చేశారు. మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కాకిరాల హరి ప్రసాద్ సహకారంతో మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల 300 విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...తల్లిదండ్రులను గౌరవించినప్పుడే అన్ని రంగాల్లో రాణిస్తారని అన్నారు.స్వార్థం లేకుండా పిల్లలను పెంచేది తల్లిదండ్రులేనని అన్నారు.

తల్లిదండ్రులు తమ పిల్లలకు నేర్పించాల్సిన కనీస విషయాలను తెలియపర్చాల్సిన అవసరం ఉందని,సమాజంలో తల్లిదండ్రులకు,గురువులకు, కుటుంబానికి,మన చుట్టూ వుంటే బాహ్య ప్రపంచానికి ఏరకమైన గౌరవాన్ని అందించాలన్న విషయాలను పిల్లలకు చిన్నతనం నుంచే నేర్పించాలన్నారు.కాకిరాల హరిప్రసాద్ తల్లి అను సూర్యమ్మ జ్ఞాపకార్థం చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం ప్రశంసనీయమన్నారు. తల్లిదండ్రుల పట్ల గౌరవ మర్యాదలతో మెలగాలని, మరణానంతరం వారి త్యాగాలకు విలువనిచ్చేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనసూయమ్మ చారిటబుల్ ట్రస్ట్ కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం తమ్మెర విశ్వేశ్వరరావు,తమ్మెర లక్ష్మీనరసింహారావులు ఒక్కొక్కరు రూ. 25 వేల విరాళం చొప్పున రూ.50 వేలు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమరవెల్లి లింగమూర్తి, ట్రస్ట్ చైర్మన్ కాకిరాల అమృత్ కుమార్, కుటుంబ సభ్యులు కాకిరాల రామారావు, కాకిరాల నరసింహారావు,లయన్స్ మాజీ గవర్నర్ తమ్మెర లక్ష్మీనరసింహారావు,బిఆర్ఎస్ నాయకులు కుందూరు తిరుమల్ రెడ్డి, వీరభద్రరావు,ఎస్సార్ ఫౌండేషన్ నిర్వాహకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ సహాయం కిషోర్ రెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వెల్తూరి నగేష్, గ్రామ ఉప సర్పంచ్ గాంధారి రామచందర్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు సహదేవ్,మాజీ సర్పంచ్ సంపత్,పాఠశాల హెచ్ఎం లక్ష్మీనారాయణ,మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ నిర్వాహకులు సిరికొండ విక్రమ్ కుమార్,సభ్యులు సురేష్, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవాకార్యక్రమాలు

తొర్రూరు, ఫిబ్రవరి 23 వాయిస్ టుడే : లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు డాక్టర్ సూర్నం రామ నరసయ్య అధ్యక్షతన సోమవారం లయన్స్ రీజియన్ చైర్మన్ దామెర సరేష్ పుట్టినరోజు సందర్భంగా బృందావన్ గార్డెన్స్ లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అక్కడ పనులు చేసే కార్మికులకు దుప్పట్లు,జ్యూట్ బ్యాగులు పంపిణీ చేసి అన్న ప్రసాద వితరణ చేశారు. దంతాలపల్లికి చెందిన కాలు లేని వికలాంగుడు ఉపేందర్ కు ట్రై సైకిల్ అందజేశారు.ఈ కార్యక్రమంలో పిడిజి లు డాక్టర్ రాజేందర్ రెడ్డి,తమ్మెర లక్ష్మీనరసింహారావు,జిఎంటి కోఆర్డినేటర్ తుమ్మటి వెంకటరెడ్డి, డిస్ట్రిక్ట్ ఎవల్యూషన్ చైర్మన్ రేగురి వెంకన్న, క్లబ్ సెక్రెటరీ ముడుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, పిఆర్సి తమ్మెర విశ్వేశ్వరరావు, బిజెడ్సి ప్రతాపని వెంకటేశ్వర్లు, క్లబ్ జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్, పెద్దవంగర పాస్ట్ ప్రెసిడెంట్ సిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మా కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదు..

**సహనాన్ని ప్రతిపక్షాలు బలహీనతగా భావిస్తున్నాయి**

**ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టడం ఆపాలి**

**ప్రజా ప్రయోజనాల పేరుతో నాటకాలు ఆడుతున్నారు..**

**వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



హనుమకొండ,వాయిస్ టుడే: ఇకపై కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్ కాంగ్రెస్ కార్యకర్తపై జరిగిన దాడి ఘటనపై ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలతో సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అధికారం కోల్పోయినా కొంతమంది ప్రతిపక్ష నేతలు ఇంకా గుండాల మాదిరిగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ఉద్యమ కాలంలో అధికారులపై దాడులకు పాల్పడిన నాయకత్వం ఇప్పటికీ అదే స్వభావంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ కార్పొరేటర్ మా కాంగ్రెస్ కార్యకర్తపై దాడి చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. గతంలో తోట పవన్‌పై జరిగిన దాడిని కూడా గుర్తుచేస్తూ ఇది ఒంటరి ఘటన కాదని క్రమపద్ధతిలో జరుగుతున్న దాడుల శ్రేణిలో భాగమని అన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనపై అవాకులు చెవాకులు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. మా ప్రభుత్వం ప్రజల పక్షాన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతీ సందర్భంలో ఓపిక పాటించాలని సూచిస్తున్నప్పటికీ ఆ సహనాన్ని ప్రతిపక్షాలు బలహీనతగా భావిస్తున్నాయని నాయిని వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నేతలు కులం,ప్రాంతం పేరుతో ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆరోపిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర పోలీస్ శాఖ ఈ విషయంపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం జరిగిన ఘటనలో మా కార్యకర్తకు ప్రాణాపాయం జరిగి ఉంటే బాధ్యత ఎవరిదని ఎమ్మెల్యే నాయిని ప్రశ్నించారు. వినయ్ భాస్కర్‌పై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ రాజకీయ లాభాల కోసం జిల్లాను ముక్కలు చేశారని ఆరోపించారు. గతంలో భద్రకాళి ఆలయ పరిసరాల్లో గుడిసెల తొలగింపుపై తీర్మానం చేసింది అదే నాయకత్వమని..ఇప్పుడు అమ్మవారి పేరుతో రాజకీయాలు చేయడం ద్వంద్వ వైఖరని పేర్కొన్నారు. భద్రకాళి అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టడం ఆపాలని సూచించారు. ప్రశాంతంగా ఉన్న నగరాన్ని అస్థిరపరిచేలా వ్యవహరిస్తే పిడి యాక్ట్ కింద కేసు నమోదు చేసి నగర బహిష్కరణ చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. గతంలో జరిగిన అనేక హింసాత్మక ఘటనలకు కూడా అదే నాయకత్వం ప్రోత్సాహం ఇచ్చిందని ఆరోపించారు. పదేళ్ల అధికార కాలంలో కాలనీ,డివిజన్ స్థాయి సమస్యలపై దృష్టి సారించని వారు ఇప్పుడు ప్రజా ప్రయోజనాల పేరుతో నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. అక్రమ సంపాదనలతో రాజకీయాలు చేయడం ఆపాలని హెచ్చరించారు. అధికారంలో ఉన్నప్పటికీ మా సహనం బలహీనత కాదని,అభివృద్ధి మా సిద్ధాంతమని..కక్షపూరిత రాజకీయాలు మా స్వభావం కాదని స్పష్టం చేశారు. కార్యకర్తల రక్షణ విషయంలో రాజీ పడేది లేదని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహేందర్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం

**– మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ జోనల్ సెక్రటరీ సీహెచ్ శంకర్ రావు**

**– రూ. 2 లక్షల ఆర్థిక సహాయం అందించిన మజ్దూర్ యూనియన్**

హన్మకొండ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 23 : సౌత్ సెంట్రల్ రైల్వే లో ట్రాక్మెన్ గా పనిచేస్తూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన మహేందర్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ జోనల్ సెక్రటరీ కామ్రేడ్ సీహెచ్ శంకర్ రావు అన్నారు. సికింద్రాబాద్ డివిజన్ ఇంజనీరింగ్ విభాగంలో ట్రాక్మెన్ గా పని చేస్తున్న సుడి మహేందర్ రెడ్డి ఇటీవలే విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయాడు. మహేందర్ రెడ్డికి మజ్దూర్ యూనియన్ లో రూ. 100 సభ్యత్వం ఉంది. దీంతో శంకర్ రావు ఆదేశాల మేరకు యూనియన్ నాయకులు మరణించిన రోజునే తక్షణమే సహాయంగా రూ. 50000 నగదును కుటుంబ సభ్యులకు అందించి పరామర్శించారు. ఈ సందర్భంగా సోమవారం మహేందర్ రెడ్డి కుటుంబానికి 1,50,000 రూపాయల చెక్కును యూనియన్ కేంద్ర కార్యాలయంలో శంకర్ రావు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా డివిజన్ సెక్రటరీ పిల్లలమర్రి రవీందర్ తో కలిసి శంకర్ రావు మాట్లాడుతూ రైల్వే కార్మికుల సంక్షేమమే మజ్దూర్ యూనియన్ ప్రధాన లక్ష్యం అని అన్నారు. యూనియన్ లో వంద రూపాయల సభ్యత్వం ఉన్న కార్మికులు మరణిస్తే 2 లక్షల రూపాయలను ఇవ్వడం జరిగింది మజ్దూర్ యూనియన్ భరోసాగా అందిస్తున్నామని అన్నారు. మహేందర్ రెడ్డి కుటుంబానికి శాఖా పరమైన సేవలు అందేలా మజ్దూర్ యూనియన్ నిలబడుతుందని అన్నారు. యూనియన్ కార్మికులకే కాకుండా కార్మిక కుటుంబాలకు యూనియన్ అండగా ఉంటుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సెంట్రల్ ఆఫీస్ బేరర్స్ సికింద్రాబాద్ డివిజనల్ సెక్రటరీ కామ్రేడ్ రవీందర్, డివిజనల్ ట్రెజరర్ కామ్రేడ్ నరసింహారెడ్డి, అసిస్టెంట్ డివిజనల్ సెక్రటరీ సీసీఎస్ ప్రెసిడెంట్ కామ్రేడ్ డాక్టర్ చిలుకు స్వామి, బ్రాంచ్ సెక్రటరీ కామ్రేడ్ కుమారస్వామి, చైర్మన్ ప్రభాకర్ , ట్రెజరర్ సాగర్, వైస్ చైర్మన్లు తిరుపతి, రమేష్, ఉదయ్ కుమార్, అసిస్టెంట్ సెక్రటరీ నరేందర్, ఘట్కేసర్ బ్రాంచ్ చైర్మన్ విజయ్ కుమార్ అసిస్టెంట్ సెక్రటరీ దిలీప్ ఆఫీస్ బేరర్స్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## 10వ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ (వాయిస్ టుడే ) 23 ఫిబ్రవరి : అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఇష్టపడి బాగా చదువుకొని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని పదవ తరగతి విద్యార్థులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హితవు పలికారు. సోమవారం సాయంత్రం వరంగల్ నగరంలోని ఖిలా వరంగల్ అరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్య శారద ఆకస్మిక సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు భోదిస్తున్న ప్రత్యేక తరగతులు, అందిస్తున్న స్నాక్స్ ను పరిశీలించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహనా కల్పించారు. తరగతి గది లో విద్యార్థులను పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. పది సంవత్సరాల తరువాత ఎటువంటి ఉద్యోగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో , ఆ ఆలోచనకు ఇప్పుడే అంకురార్పణ చేసేసుకోవాలని అన్నారు. జీవితంలో నిలదొక్కుకొనేందుకు పదవ తరగతి పరీక్షలు టర్నింగ్ పాయింట్ అని అన్నారు. ప్రణాళిక బద్ధంగా చదవి ఉత్తమ ఫలితాలు సాదించాలని సూచించారు . విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయకుండా, లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదల తో బాగా చదివి ఉన్నత స్థానాలలో నిలబడి ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. కష్టపడుతూ ,ఇష్టపడి చదువుకోవాలని అన్నారు . విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ పదవ తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థుల్లో ఏర్పడే భయాందోళనలను తొలగించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో ప్రధానంగా నాలుగు రకాల భయాలు ఉంటాయని తల్లిదండ్రుల పట్ల భయం, ఉపాధ్యాయుల పట్ల భయం, చదువు పట్ల భయం, భవిష్యత్ పట్ల భయం ఇవన్నీ వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ భయాలను తొలగించడానికి "స్ఫూర్తి" కార్యక్రమం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిని దత్తత తీసుకున్నట్టు భావించి వారికి వ్యక్తిగతంగా మార్గనిర్దేశనం చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు పిల్లలతో స్నేహ పూర్వకంగా మాట్లాడి, వారిలో నమ్మకం పెంపొందించి, సానుకూల దృక్పథాన్ని కల్పించాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే కీలక దశ పదో తరగతి అని, ఈ దశలో సరైన మార్గదర్శకం అవసరమని చెప్పారు.

అదేవిధంగా, ప్రతి రోజు ఉదయం "వేకప్ కాల్" ద్వారా విద్యార్థులను నిద్రలేపి చదువుపై దృష్టి కేంద్రీకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు బోర్డు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థి పై దృష్టి సారించి వారు ఉన్నత మార్కులు సాధించే దిశగా సన్నాహాలు చేయాలని ఇప్పటికే పాఠశాల యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రంగయ్య నాయుడు, ఎం ఈ ఓ ప్రసాద్, తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, ఉపాధ్యాయులు , తదితరులు పాల్గొన్నారు.

# పేదల పాలిట వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి

**ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స వెళ్లి అప్పుల పాలుకావొద్దు**

**వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు**

**బాధిత కుటుంబానికి 2లక్షల 50వేల LOC కాపీ అందజేత**



కాజీపేట,వాయిస్ టుడే: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదల వైద్య అవసరాల విషయంలో అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని, స్థానిక శాసనసభ్యుడిగా తన దృష్టికి వచ్చే ప్రతి అనారోగ్య సమస్యపై తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు పేర్కొన్నారు. సోమవారం హన్మకొండ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్ కడిపికొండ కు చెందిన దామెరుప్పుల సురేష్ అనారోగ్య సమస్యతో బాధపడుతున్న నేపథ్యంలో అతనికి చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) నుంచి మంజూరైన 2లక్షల 50వేల రూపాయల విలువైన గూజ కాపీని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ గూజ ద్వారా హైదరాబాద్ నిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలు లక్షల రూపాయలు ఖర్చుయ్యే ప్రైవేట్ ఆసుపత్రుల చికిత్సలకు వెళ్లి అప్పుల పాలుకాకుండా ప్రభుత్వ నిమ్స్ వంటి ఆసుపత్రుల్లో తాను అందించే గూజల ద్వారా ఉచితంగా మెరుగైన వైద్యం పొందాలని విజ్ఞప్తిచేశారు. ఈ సందర్భంగా బాధితురాలు దామెరుప్పుల సురేష్ కుటుంబ సభ్యులు ఆపత్కాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ తమ కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నర్మెట వెంకటరమణ గౌడ్,కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కక్షపూరిత రాజకీయాలు చేస్తోంది

రెండేళ్లు టైం పాస్ చేశారు..

దేవాదులలో తట్టెడు మట్టి తీయలే

సీఎం విహారయాత్రకొచ్చి వెళ్లిండు..

ఒక్క పూట కూడా సమీక్ష చేయలేదు

సీఎం,మంత్రులు మాటలకు పొంతనలేదు..

మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు రాజయ్య,పెద్ది



హనుమకొండ,వాయిస్ టుడే: రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలు చేస్తోందని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్,బీఆర్ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. సోమవారం బీఆర్ఎస్ హన్మకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి,తాటికొండ రాజయ్యతో కలిసి విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ ఈ రెండున్నరేళ్లు టైం పాస్ చేసిందన్నారు. 420 హామీలు 6 గ్యారంటీలు ఇచ్చిన కాంగ్రెస్ ఆ హామీల అమలు మరిచి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని ఆరోపించారు. బాధ్యత గల ప్రతిపక్షంగా ప్రజల తరపున పోరాడుతున్నామని పేర్కొన్నారు. జనతా గ్యారేజ్ లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు పని చేస్తున్నాయని దాస్యం చెప్పారు. దేవాదుల ప్రాజెక్టును 90 శాతం బీఆర్ఎస్ పార్టీ పూర్తి చేసిందని,మిగిలిన 10 శాతం పనులను కూడా ఈ ప్రభుత్వం రెండేళ్లలో పూర్తి చేయలేకపోయిందని దుయ్యబట్టారు. హరీష్ రావు ఇటీవల దేవాదుల పరిశీలనకు వస్తే అధికారులు వారికి కనీసం ప్రోటోకాల్ ఇవ్వలేదని ఆరోపించారు. రైతులకు కనీసం సాగునీరు ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని చెప్పారు. ఆదివారం జరిగిన ఏపీ, తెలంగాణ డీసీసీ అధ్యక్షుల సమావేశంలో పార్టీ కోసం 1000 కోట్ల రూపాయలు వెచ్చిస్తా అని చెపుతున్నారని అది ఎవరి సొమ్మంటూ ప్రశ్నించారు. అవినీతి సొమ్ము చేసేందుకు కాంగ్రెస్ అభివృద్ధి పనులకు వాడుకుందని వినయ్ భాస్కర్ ఆరోపించారు.

**విహార యాత్రకొచ్చినట్టు వచ్చిండు: మాజీ ఎమ్మెల్యే పెద్ది**

సీఎం రేవంత్ రెడ్డి దేవాదుల ప్రాజెక్ట్ సందర్శన సందర్భంగా మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టును 2027 డిసెంబర్ చివరికల్లా పూర్తి చేసి ప్రజలకు అందిస్తామంటున్నారని..ఇదే ముఖ్యమంత్రి 2024 ఆగస్ట్ 21 న పూర్తి చేస్తామని,ఇదే కాంగ్రెస్ మంత్రులు మాట్లాడుతూ 2025 న పూర్తి చేస్తామని చెప్పారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ద సుందర్శన్ రెడ్డి అన్నారు. ఒకే ప్రభుత్వం,మంత్రివర్గం ఇన్ని సార్లు మాటలు మార్చడమంటే ప్రజలను ఏమార్చడమేనని తెలిపారు. అసలు సీఎం రేవంత్ రెడ్డికి సిగ్గు ఉందా... విహారాయత్రకు వచ్చిన ట్టు 50 నిమిషాలు పర్యటన చేసి వెళ్లిపోయారంటూ పెద్ది ఫైర్ అయ్యారు. కనీసం ఒక్క పూట కూడా సమీక్ష చేయలేని మీరు వరంగల్ ప్రజలను మోసం చేశారన్నారు. దేవాదులకు హరీష్ రావు రాగానే ముఖ్యమంత్రి వచ్చి విహారాయత్ర చేసి వెళ్లిపోయారంటూ ఎద్దేవా చేశారు. కేవలం కేరళలో జరిగే ఎన్నికల ఫండ్ కోసం మాత్రమే దేవాదుల నిర్మాణంపై ఈ సమీక్షలు చేస్తున్నా రని,దేవాదుల మూడో ఫేజ్ నిర్మాణ వ్యయాన్ని 17,000 కోట్ల రూపాయలకు అంచనా వేసి ఇప్పుడు 24,000 కోట్లకు ఎలా పెంచారని పెద్ది ప్రశ్నించారు. కేసీఆర్,కేటీఆర్ దృష్టికి దేవాదుల అంశాన్ని తీసుకెళ్లి దేవాదుల మోసంపై రానున్న రోజుల్లో రైతుల పక్షాన ఆందోళనలు చేయను న్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరంపై రోజుకో మాట మాట్లాడుతూ తన చిల్లర తనాన్ని చాటుకుంటున్నాడంటూ పెద్ది ఫైర్ అయ్యారు.

**కడియంకు పిండాలు పెడుతాం: మాజీ ఎమ్మెల్యే రాజయ్య**

వరంగల్ జిల్లాకు హరీష్ రావు వచ్చి 24 గంటలు కాకముందే సీఎం ఆగమేఘాల మీద వచ్చి గాలిలో వచ్చి గాలిలోనే వెళ్లిపోయారని..సీఎం మాటలకు, మంత్రుల మాటలకు,ఎమ్మెల్యేల మాటలకు పొంతన లేదని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య విమర్శించారు. ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేనందుకు ఘనపూర్ లో ఎమ్మెల్యే కడియం శ్రీహరికి పిండాలు పెట్టే కార్యక్రమాలు చేయబోతున్నామని పేర్కొన్నారు. దేవాదుల గురించి గొప్పగా చెప్పుకునే శ్రీహరి కాంగ్రెస్,టీడీపీ ప్రభుత్వాలు చేసింది ఏమీ లేదన్నారు. కేసీఆర్ 7వేల కోట్లు కేటాయించి అసంపూర్తిగా ఉన్న దేవాదుల ఫేజ్ 1,ఫేజ్ 2లను పూర్తి చేసి ఫేజ్ 3 ప్రణాళికలు పనులు ప్రారంభించారని చెప్పారు. రెండేళ్లు దాటినా దేవాదులలో తట్టెడు మట్టి తీయలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్లు నాగుర్ల వెంకటేశ్వర్లు,మర్రి యాదవ రెడ్డి,మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్,నాయకులు జానకీరాములు, చందర్,అష్టల్,మట్టపెల్లి రమేష్,పులి రజినీకాంత్, నార్లగిరి రమేష్,జనార్దన్ గౌడ్, దశరథం, రఘు, నయీమొద్దీన్, కోటిలింగం, వినోద్ కుమార్, రామ్మూర్తి, రాజు, కనకరాజు పాల్గొన్నారు.



## బోర పట్ల గ్రామంలో 2012 -2013 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నర్సాపూర్ (వాయిస్ టుడే) : హత్నూర మండల పరిధిలోని బోరపట్ల గ్రామంలో 2012 2013 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బోరపట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 16 17 సంవత్సరాల జ్ఞాపకాలను గుర్తు చేస్తూ మమ్మల్ని పిలిచి విద్య బుద్ధులునేర్పిన కలిసిమెలిసి ఆనందాన్ని పంచుకోవడం మాకు ఎంతో గర్వకారణం అని ఉపాధ్యాయులు తెలిపారు ఈ తీపి జ్ఞాపకార్థం విద్యార్థులు మరెన్నో శిఖరాలు ఎత్తుకు ఎదగాలని వారు విద్యార్థులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అరుణ భాస్కర్ రెడ్డి రాజు సునీత అనిత పూర్వ విద్యార్థులు మహేశ్వరి అశోక్ నరేందర్ అనూష సౌందర్య శివలక్ష్మి అర్జున్ శ్వేత శిరీష మాణిక్యం దుర్గేష్ లక్ష్మణ్ వరలక్ష్మి రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ముగిసిన ఇలేగాం జాతర ఉత్సవాలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి ( వాయిస్ టుడే) ఫిబ్రవరి 23: భైంసా మండలం లోని ఇలేగాం గ్రామం లో సోమవారం బాపూజీ మహారాజ్ జాతర ఉత్సవాలు ఘనంగా ముగిసాయి. అది, సోమవారాల్లో రెండు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరిగాయి. జాతర కు మహారాష్ట్ర తో పాటు పరిసర గ్రామాల నుండి భక్తులు తరలి వచ్చారు. ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ బాపూజీ మహారాజ్ ఆలయం లో పూజలు నిర్వహించారు. సంస్టాన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ను ఘనంగా స్వాగతించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. జాతర లో వెలిసిన దుకాణాలు రంగుల రాట్నలతో జాతర కళ కొట్టొచ్చినట్లు ఆగుపడింది. రెండు రోజుల పాటు సంస్టాన్ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. ఎమ్మెల్యే వెంట బిజెపి పట్టణ అధ్యక్షులు రావుల రాము, మాజీ ఎం. పి పి. రజాక్, బిజెపి మండల అధ్యక్షురాలు దేగాం సర్పంచ్ సిరం సుష్మరెడ్డి, మహాగాం సర్పంచ్ రాకేష్, స్థానిక సర్పంచ్ సిరం రాజమణి శ్రీనివాస్, నాయకులు గంగప్రసాద్, లింగన్న, ఉప సర్పంచ్ శ్రీనివాస్, ప్రముఖ పూజరులు బాబ్బ మహారాజ్, ప్రకాష్ బేలె, ప్రముఖ వైద్యులు సుధాకర్, గ్రామ పెద్దలు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర 4th పోలీస్ స్పోర్ట్స్- మీట్‌లో జిల్లా పోలీసుల ఉత్తమ ప్రదర్శన

19 పతకాలతో (06-గోల్డ్, -06 రజతం,07-కాంస్యం)

సత్తా చాటిన జిల్లా పోలీస్ క్రీడాకారులు

క్రీడాకారులను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 23: గత వారం రోజులుగా సైబరాబాద్ కమిషనరేట్ వేదికగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 4వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో జిల్లా పోలీసు క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి మొత్తం 19 పతకాలు (06–బంగారు, 06–రజత, 07–కాంస్య) సాధించి జిల్లాను ముందు వరుసలో నిలిపారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజేతలకు పతకాలు అందజేసిన ఎస్పీ మాట్లాడుతూ క్రీడలు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.గెలుపోటములు సహజమని,విజేతలు జాతీయ స్థాయిలో మెరుగైన ప్రదర్శన ఇవ్వడానికి కృషి చేయాలని,ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా తమ లోపాలను సరిదిద్దుకొని ముందుకు సాగాలని సూచించారు.జిల్లాకు పతకాలు తీసుకువచ్చిన క్రీడాకారులందరిని ప్రత్యేకంగా అభినందించారు. టేబుల్ టెన్నిస్ ఓపెన్ సింగిల్స్ విభాగంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ రజత పతకాన్ని సాధించారు. 45 సంవత్సరాల పైన బ్యాడ్మింటన్ డబుల్స్ విభాగంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ రజత పతకాన్ని సాధించారు. స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఇ.శ్రీనివాస్ నాయక్ బాడ్మింటన్ డబుల్స్ విభాగంలో కాంస్య పతకాన్ని సాధించారు. పాల్వంచ సిఐ కే.సతీష్ టెన్నిస్ టీం విభాగంలో రజత పతకాన్ని సాధించారు. వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు టెన్నిస్ డబుల్స్ విభాగంలో రజత పతకాన్ని సాదించారు. కొత్తగూడెం 3టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిసున్న బి.రత్నకుమారి నాలుగు పతకాలను సాధించినది.మహిళల బాక్సింగ్ విభాగంలో బంగారు పతకం,ట్రేడిషనల్ యోగా విభాగంలో బంగారు పతకం,జిమ్నాస్టిక్స్ విభాగంలో రజతం,కళాత్మక యోగా విభాగంలో ఒక కాంస్య పతకం సాధించారు. ఏఆర్ విభాగంలో పనిచేస్తున్న కానిస్టేబుల్ ప్రవీణ్ బ్యాడ్మింటన్ సింగిల్స్ లో బంగారు పతకం,మిక్సడ్ డబుల్స్ విభాగంలో రజత పతకాన్ని సాధించారు. జిల్లా ఏఆర్ విభాగంలో విధులు నిర్వర్తిసున్న మహిళా పోలీసు కానిస్టేబుల్ డి.సుష్మ 100 మీటర్లు,200 మీటర్లు పరుగు పందెం విభాగాలలో బంగారు పతకాలు సాధించారు. చంద్రుగొండ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న బి.రజని ఖోఖో,రిథమిక్ యోగా విభాగాలలో 02 కాంస్య పతకాలు సాధించారు. ఏఆర్ విభాగంలో పనిచేస్తున్న కానిస్టేబుల్ వి.వంశీ 100 మీటర్లు,200 మీటర్ల పరుగు పందెం విభాగాలలో 02 కాంస్య పతకాలను సాధించారు. అశ్వాపురం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న మహిళా కానిస్టేబుల్ నాగస్వరూప బ్యాడ్మింటన్ మిక్సడ్ డబుల్స్ విభాగంలో బంగారు పతకం,విమెన్ డబుల్స్ విభాగంలో కాంస్య పతకం సాధించారు.



## ఇందిరమ్మ గృహ ప్రవేశం

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో చందనగిరి పావని ఇందిరమ్మ పథకం కింద మంజూరైన నూతన గృహాన్ని సర్పంచ్ నిరటి శ్రీనివాస్ ఆదివారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ భూమిలేని మరియు నిరాశ్రయులైన కుటుంబాలకు నిర్మించుకోవడానికి ఆర్థిక సహాయం అందించేందుకు చేపట్టిన కార్యక్రమం లబ్ధిదారులకు సొంతింటి కల నెరవేరుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, వార్డు సభ్యులు ధనంజయ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కోరిపల్లి స్వామి రెడ్డి, నాయకులు కాటిపల్లి గంగారెడ్డి, కొమ్ముల ఆదిరెడ్డి, కారోబార్ కిషోర్ గ్రామ పెద్దలు యువకులు మహిళలు తగితాలు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్



వాయిస్ టుడే నిర్మల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23: భైంసా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 141 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## మహిళ సమాఖ్య సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 23: భైంసా మండలంలోని సిద్దూర్ , టాక్లి ,లింగా గ్రామలలో మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ నిర్వహించి, పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, విద్యా రంగం మరియు మహిళా సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు..ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## యస్‌డపిసి సెక్యూరిటీ సిబ్బందికి శిక్షణా తరగతులు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 23: సోమవారం నుండి 37 మంది సెక్యూరిటీ సిబ్బందికి వారం రోజులపాటు జరుగు 39వ బ్యాచ్ ఫస్ట్ ఎయిడ్ ఒ ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతులను యం. డి జాకీర్ హుస్సేన్, ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యస్‌డపి.సి. ట్రైనింగ్ సెంటర్, కొత్తగూడెం నందు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి యం.డి. జాకీర్ హుస్సేన్, ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి మాట్లాడుతూ, ప్రతి యూనిఫాం సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్‌పై పూర్తి స్థాయి అవగాహన అవసరమని, అందులో భాగంగా యస్‌డపి.సి. విభాగములో ప్రతి సెక్యూరిటీ సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్‌పై శిక్షణనివ్వడం జరుగుతుందని, తద్వారా సెక్యూరిటీ సిబ్బంది పనితీరు గణనీయంగా మెరుగు పడిందని, వారం రోజుల శిక్షణా కాలంలో ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్‌లోని అన్ని అంశాలపై బోధించడం జరుగు తుందని, అందుకోసం మెయిన్ హాస్పిటల్, మైన్స్ రెస్క్యూ స్టేషన్, భద్రాద్రి కొత్త గూడెం ఫైర్ స్టేషన్ నుండి ఫ్యాకల్టీని తీసుకోవడం జరుగుతుందని, మనకు ఫస్ట్ ఎయిడ్‌పై అవగాహన ఉంటే మన తోటి వారు ఆపదలో ఉన్నప్పుడు డాక్టర్ వద్దకు తీసుకు వెళ్ళే లోపు వారి ప్రాణాలను కాపాడవచ్చునని, మనం పని చేయు ప్రదేశాలలో అగ్ని ప్రమాదం సంభవించినపుడు వాటిని నివారించి సింగరేణి ఆస్తులను పరిరక్షించాలని, మెరుగైన వృత్తి నైపుణ్యంతో, క్రమశిక్షణతో, నీతినిజాయితీతో, అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ సమాజాభివృద్ధికై సెక్యూరిటీ సిబ్బంది అందరూ పాటు పడాలని తెలిపారు. డి. నారాయణ రెడ్డి, ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ వందనసమర్పణ గావించారు.

## కొద్ది రోజుల క్రితం మరణించిన తాడేవార్ గంగాధర్ కుటుంబీకులకు నారాయణ రావు పటేల్ పరమర్శ



నిర్మల్ జిల్లా ప్రతినిధి ( వాయిస్ టుడే) ఫిబ్రవరి 23: తానూర్ గ్రామానికి చెందిన తాడేవార్ గంగాధర్ మాజీ సర్పంచ్ విట్టల్ తమ్ముడు. ఇటీవలే అనారోగ్య కారణంగా మరణించడంతో ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణరావు పటేల్ గారు వాళ్ళ కుటుంబీకులకు పరామర్శించడం జరిగింది. అతని ఆత్మకు శాంతి కలగాలని ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తానుర్ మాజీ ఎంపీపీ చంద్రకాంత్ యాదవ్. వడగవ్ సర్పంచ్ గోవిందరావు పటేల్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుండ్లిక్. హిప్పెల్లి సర్పంచ్ శివకుమార్.శంరావ్ పటేల్. నరేందర్ పార్డి దీ. మధు పటేల్ మాజీ ఎంపిటిసి. రావుల గంగారెడ్డి ముధోల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు. అశోక్ షవ్కర్.గోరుబాయ్. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది .ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించడం జరిగింది



## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి : జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

వాయిస్ టుడే సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అందిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల కారణంగా తాత్కాలికంగా నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం సోమవారం నుంచి యథావిధిగా పునఃప్రారంభమై, సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆర్డీ మాధురి, డిప్యూటీ కలెక్టర్ ఉమా హారతి, జడ్పీ సీఈవో జానకిరెడ్డి, సంగారెడ్డి ఆర్డీఓ గున్నాల రాజేందర్, ఆర్డీఓ దేవుజ తదితరులతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 38 వినతులు అందగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు పంపించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా, ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్య, వైద్య, రెవెన్యూ, మహిళా––శిశు సంక్షేమం, దివ్యాంగుల సంక్షేమం, గృహ నిర్మాణం, డీఆర్‌డీఓ, డీటీఓ, నీటిపారుదల, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, బీసీ సంక్షేమం, పంచాయతీ రాజ్, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వన్ హెల్త్ పైలట్ ప్రాజెక్టు అమలుకు సంగారెడ్డి జిల్లా ఎంపిక

**– జూనోటిక్ వ్యాధులపై ముందస్తు నియంత్రణ**

సంగారెడ్డి జిల్లా (వాయిస్ టుడే): భారత ప్రభుత్వ ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలోని ఎన్సీడీసీ– యూఎన్‌డీపీ సంయుక్తంగా అమలు చేయనున్న వన్ హెల్త్ పైలట్ ప్రాజెక్టు ఫీల్డ్ అసెస్‌మెంట్‌లో భాగంగా సోమవారం సంగారెడ్డి జిల్లాను సందర్శించాయి. ఈ సందర్భంగా ఎన్సీడీసీ బృందం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం.వసంత్ రావు, ఎపిడెమియాలజిస్టులు, యూఎన్‌డీపీ ప్రతినిధులతో కలిసి కలెక్టర్ పి.ప్రావీణ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రాజెక్టు లక్ష్యాలు, అమలు విధానం, వివిధ శాఖల మధ్య సమన్వయం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం జిల్లా ప్రయోగశాల టీహబ్‌ను సందర్శించి, పరీక్ష సదుపాయాలు, డిజిటల్ రిపోర్టింగ్ వ్యవస్థ, వ్యాధి నిర్ధారణ సామర్థ్యాన్ని పరిశీలించారు. సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి సూపరింటెండెంట్, ప్రొఫెసర్లతో సమావేశమై జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులు (జూనోటిక్) గుర్తింపు, నివారణ చర్యలపై చర్చించారు. డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో వెటర్నరీ అండ్ పశుసంవర్ధక శాఖ, అటవీ/వన్యప్రాణి శాఖ, వ్యవసాయ, పంచాయతీ రాజ్, మున్సిపల్, సెర్ప్, విపత్తు నిర్వహణ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, ఆహార భద్రత శాఖల ప్రతినిధులతో పాటు ఇక్రిశాట్ ప్రతినిధులతో సంప్రదింపుల సమావేశం నిర్వహించారు. తరువాత మంజీరా వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించించారు. ఈ ప్రాజెక్టు ద్వారా జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులను ముందస్తుగా గుర్తించి నియంత్రించడం సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.వసంతరావు, యూఎన్‌డీపీ కన్సల్టెంట్ –– వన్ హెల్త్ డా. అతుల్ ఆనంద్, ఎన్సీడీసీ సర్వైలెన్స్ డా.సంజీవ్ సైని, కన్సల్టెంట్ ఎంటమాలజిస్ట్ డా.వెట్రివేల్, ఎపిడెమియాలజిస్టులు డా.సయన్ రాయ్, డా. కార్డిలియా, ప్రోగ్రాం ఆఫీసర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని ఆమ్ ఆద్మీ పార్టీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి ( వాయిస్ టుడే) ఫిబ్రవరి 23: బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాకే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని ఆ రాష్ట్ర శాఖ డిమాండ్ చేసింది చలో సెక్రటేరియట్ కు యత్నించిన ఆప్ నేతలు హే మాజీ రామ గౌడ్ అరెస్టును తీవ్రంగా ఖండించింది క్యాబినెట్ బేటిలోరిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వాలని లేకుంటే అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరిస్తుంది అరెస్ట్ అయినా నాయకులను తక్షణమే విడుదల చేయాలని నిర్మల్ జిల్లా పార్టీ నాయకులు కోరారు.

## మున్సిపల్ చైర్మన్‌కు డిగ్రీ కళాశాల అధ్యాపకుల సన్మానం



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 23: నిర్మల్ నూతన మున్సిపల్ వైస్ చైర్మన్‌గా నీకైనా అప్పల గణేష్ చక్రవర్తినీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు కళాశాల అభివృద్ధి కోసం పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ అధ్యాపకులు రజిత తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మెర గ్రామ బిసిలపై దాడిని ఖండించిన బిఎస్పీ

### ఇందిరమ్మ రాజ్యంలో బహుజనులకు రక్షణ కరువు !

### అడ్వకేట్ జగన్ మోహన్, బిఎస్పీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 23: ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో బహుజనుల ప్రాణాలకు రక్షణ లేదని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ విమర్శించారు.కుమ్మెర గ్రామ బిసిలపై దాడిని తీవ్రంగా దండించిన బిఎస్పీ. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మూడు నెలల బీసీ చాకలి బిడ్డ ప్రాణాలు బలిగొన్న ఆధిపత్య వర్గాల వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు..రాష్ట్ర హోమ్ శాఖను తన వద్దే పెట్టుకొని పరిపాలన గాలికి వదిలివేశారని, ఇందిరమ్మ రాజ్యము అంటే ఇదేనా! అని ఆందోళన వ్యక్తం చేశారు,పసి పాప అని కూడా చూడకుండ చంపిన కుల దురహంకారులను,కుల ఉన్మాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్రంలో బహుజన కులాల వ్యక్తులపై దాడులు,దౌర్జన్యాలు జరుగుతుంటే ఏం చేస్తున్నాడని నిర్మల్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ ప్రశ్నించారు. బాధిత కుటుంబానికి ప్రత్యేక ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు,బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలి అని జగన్ మోహన్ డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో బహుజన సమాజం రాజకీయ ప్రత్యామ్నాయ శక్తిగా ఏకంమై అధికారం చేపట్టాలని, రాజ్యదికారం లేని జాతులపై దాడులు, అత్యాచారాలు జరుగుతాయని,అధికారం లేని జాతులు అంతరించి పోతాయని మహనీయులు డా.అంబేద్కర్, మాన్య శ్రీ కాన్షీరాం గారు అన్నారని,వారి ఆలోచన విధానంలో అన్ని సమస్యల పరిష్కారానికి అధికారమే ప్రత్యామ్నాయం అని అన్నారు,రాజ్యాధికారం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా మహిల ఇంచార్జ్ లక్ష్మీ యాదవ్,ఖానాపూర్ అధ్యక్షులు కోక్కరకారి రాజేష్,ఇంచార్జ్ జోసఫ్ గంగారాం,ప్రదాన కార్యదర్శి సంజయ్, నాయకులు బాబు,ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.



## రాచన్న స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డా॥ సిద్ధం ఉజ్వల్ రెడ్డి

వాయిస్ టుడే ఝరాసంగం : సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం బడంపేట గ్రామంలో వెలసిన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి (రాచన్న స్వామి) జాతర మహోత్సవాలు కన్నులపండువగా సాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా॥ సిద్ధం ఉజ్వల్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఉజ్వల్ రెడ్డికి అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. పూజల అనంతరం ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ.. "ఈ ప్రాంత ప్రజల ఇష్టదైవమైన శ్రీ రాచన్న స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నాను. స్వామివారి కృపతో అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనసారా ప్రార్థించాను."

ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, అశ్విన్ పాటిల్, నథానెయల్, జగదీశ్వర్ రెడ్డి, కౌన్సిలర్ అరుణ్ కుమార్, అక్షయ్ జాడే, రాజు యాదవ్, నర్సింహ యాదవ్ పాల్గొన్నారు. అలాగే ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు జగదీశ్ స్వామి, శ్రీపాల్ రాజయ్య, రాజ్ కుమార్ తో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలను విడుదల చేయాలి : ఐ ఫ్ టి యూ

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఫిబ్రవరి 23: కడం మండలంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల గత మూడు నెలల నుండి పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ర్యాలీ ధర్నా ఎమ్మార్వో కు మరియు ఎంపీ ఓ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ లో సఫాయి కార్మికులు ప్రజారోగ్యం తలపించి పనిచేస్తున్న వారికి గత మూడు నెలల నుండి జీతాలు సకాలంలో రాకపోవడం వలన కుటుంబాన్ని పోషించడానికి ఇబ్బందికరంగా ఉంది. వెంటనే పెండింగ్లో ఉన్న జీతాలను విడుదల చేయాలి. మరియు ఎన్నికల్లో విధులు నిర్వహించిన కార్మికులకు ఆరోజు వేతనం ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. ఆ వేతనాలు విడుదల చేయాలన్నారు. పని ప్రదేశంలో వారికి సెక్యూరిటీగా డ్రెస్ కోడ్ పనిముట్లు సబ్బులు చేతులకు బ్లౌజులు మెడిసిన్ శానిటేషన్ తదితర సౌకర్యాలు కల్పించాలి 2026 అక్టోబర్16 తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం కనీసం 26000 ఇవ్వాలి. జీవో నెంబర్ 60 అమలు చేస్తూ పిఎఫ్ ,ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని, నేరుగా జిపి వర్కర్లకు వారి వేతనం వారి అకౌంట్లోనే జమ చేయాలని, రెగ్యులర్ చేయాలని,ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు మండల అధ్యక్షుడు గొర్రె నరేష్, ఉపాధ్యక్షులు ముడుగు లక్ష్మణ్ మిరియాల మహేష్, ప్రధాన కార్యదర్శి శనిగారపు రాజన్న, సహాయ కార్యదర్శి మంగి గణపతి రమేష్ పోషం శ్రీనివాస్ మొగిలి సాంబయ్య, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం లింగన్న తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ విద్యాశాఖ అధికారికి పిడి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు వినతి పత్రం



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 23: నిర్మల్ జిల్లా కేంద్రంలో కాలేజీలఫీజుల కోసం హాల్ టికెట్ ఇవ్వకుండా విద్యార్థులను నియమిస్తున్న ప్రైవేటు కాలేజీ లపై చర్యలు తీసుకోవాలని పిడిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సింగర్ వెంకటేష్ డిమాండ్ చేశారు జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారికి పత్రం అందజేశారు రే అంకుల కోసం కొన్ని యజమానులు సెంటర్లో తక్కువ పాల్పడుతున్నారని వారిని వెంటనే అరికట్టాలని అధికారులను కోరారు.

## ప్రజా ఫిర్యాదులను స్వీకరించిన కలెక్టర్



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఫిబ్రవరి 23: నిర్మల్ జిల్లా సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్వీకరించారు వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులకు తక్షణమే సమస్యలను పరిష్కరించాలని ఆమె ఆదేశించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ హైమత్ ఆర్డీవో రత్న కళ్యాణి ఇతర అధికారులు పాల్గొన్నారు.



## నిర్మల్ అదిలాబాద్‌కు కేటీఆర్ రాక

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఫిబ్రవరి 23బీ టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అదిలాబాద్ రానున్నరని నిర్మల్ పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు రాము తెలిపారు అదిలాబాద్ జైలులో ఉన్న బాల్క సుమన్ ను పరామర్శించేందుకు రానున్న నేపథ్యంలో మంగళవారం 10.30 గంటలకుగంజాల్ టోల్ ప్లాజా వద్ద స్వాగతం పలకనున్నామని బి ఆర్ ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్మల్ బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు తెలిపారు.

## గోదావరి పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లు జిల్లా కలెక్టర్



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఫిబ్రవరి 23: రానున్న గోదావరి పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు సోమవారం దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య రూ నిర్వహించిన విసీ లో ఆమె మాట్లాడారు బాసరలో భక్తుల రద్దీ అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు భక్తులకు ఇబ్బందులు లేకుండా పుష్కర ఘాట్లు తాగునీరు మరుగుదొడ్లు పార్కింగ్ వసతులు కల్పిస్తున్నారు వీసీ లో పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 25న ఉచిత కంటి వైద్యశిబిరం

**హుజూర్ నగర్ సీఐ చరమందరాజు**



హుజూర్‌నగర్ ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలోని టౌన్ హాల్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 25 న అరైవ్ అండ్ అలైవ్ కార్యక్రమం లో భాగంగా హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధిలోని లైసెన్స్ డ్రైవర్లకు ఉచితంగా కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ చరమందరాజు తెలిపారు. సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సర్కిల్ పరిధిలోని సిమెంట్ పరిశ్రమల ట్రాన్స్ పోర్ట్, లారీ అసోసియేషన్, ఆటో డ్రైవర్లు, స్కూల్ బస్, క్యాబ్ డ్రైవర్లు కు ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన సీనియర్ కంటి వైద్య నిపుణులతో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమగు వారికి ఉచితంగా మందులు కళ్ళ అద్దాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ కే.నరసింహ, కోదాడ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి లు హాజరు కానున్నారని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని డ్రైవర్లు సద్వినియోగం చేసుకోవాలని సీఐ చరమందరాజు కోరారు. ఈ సమావేశంలో ఎస్ఐ మోహన్ బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం కప్ పోటీలు విజయవంతం

**వచ్చే ఏడాదీ మఖ్తల్‌లో పోటీలకు కృషి..**

**మత్తు వదలండి- మైదానాలు చేరండి..**

**విజేతలకు బహుమతులు అందించిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి**



మక్తల్ వాయిస్ టుడే ప్రతినిధి 23 ఫిబ్రవరి: మఖ్తల్ పట్టణంలోని మినీ స్టేడియం లో నాలుగు రోజుల పాటు నిర్వహించిన సీఎం కప్ రాష్ట్రస్థాయిలో మంచి పేరు తీసుకొచ్చిందని, వచ్చే ఏడాది సైతం మక్తల్ లో పోటీలు నిర్వహించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు. నాలుగు రోజుల పాటు జరిగిన సెకండ్ ఎడిషన్ సీఎం కప్ కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీల చివరి రోజు ఫైనల్ మ్యాచ్ కు హాజరు కావడంతో పాటు విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. పురుషుల విభాగంలో విజేతగా వనపర్తి జట్టు, రన్నరప్ గా రంగారెడ్డి, మూడో స్థానంలో గద్వాల జట్టు నిలవగా... మహిళల విభాగంలో విజేతగా గద్వాల జట్టు, రన్నరప్ గా రంగారెడ్డి, మూడో స్థానంలో కరీంనగర్ నిలిచాయి. విజేతలకు లక్ష రూపాయల నగదు బహుమతి, రెండో స్థానంలో నిలిచిన వారికి 75000, మూడో స్థానంలో నిలిచిన జట్లకు 50,000 పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ..

నాలుగు రోజుల పాటు మక్తల్ లో అంగరంగ వైభవంగా కబడ్డీ పోటీలు జరిగాయన్నారు. 33 జిల్లాల నుండి సుమారు 1200 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు.మక్తల్ ప్రాంతానికి కబడ్డీ కి అవినాభావ సంబంధం ఉందని తెలియజేశారు.మైదానం మాత్రమే క్రీడలో ఓడినా కూడా మళ్ళీ గెలిచే కసి వచ్చేలా చేస్తుందని పేర్కొన్నారు.విద్యార్థులు చిన్న చిన్న సమస్యలకు మానసికంగా కుంగి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడలు మాత్రమే వీటన్నిటికీ పరిష్కారం చూపగలవని ఆశాభావం వ్యక్తం చేశారు.ఓటమి గెలుపునకు తొలి మెట్టు అని క్రీడాకారులకు సూచించారుద. క్రీడలపై ఆశ,శ్వాస ఉంటేనే ఉత్తమ క్రీడాకారులుగా రానిస్తారని మంత్రి పేర్కొన్నారు. ప్రపంచాన్ని వదిలి క్రీడలపై ధ్యాస పెడితే ప్రపంచం మొత్తం మీ వైపు చూస్తుందన్నారు. మక్తల్‌లో 25 కోట్ల తో స్టేడియం త్వరలో నిర్మించబోతున్నట్లు మంత్రి తెలియజేశారు.రాబోయే రోజుల్లో అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించి మక్తల్ కు పేరు తీసుకురావాలని విద్యార్థులను ఉద్దేశించి వారికి హితబోధ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గ్రామీణ క్రీడాకారులను వెలికి తీసేందుకు స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ఆటలు ఆడే సమయంలో క్రీడాకారులకు ఏదైనా గాయం అయితే వారికోసం గచ్చిబౌలిలో 25 కోట్ల రూపాయలతో హాస్పిటల్ నిర్మించనున్నట్లు తెలిపారు.

మక్తల్ లోనిర్వహించిన కబడ్డీ పోటీలతో రాష్ట్రంలోనే గొప్ప పేరు వచ్చిందని మంత్రి వెల్లడించారు. నాలుగు రోజుల పాటు క్రీడా కారులకు అన్ని వసతులు కల్పించిన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. కబడ్డీ పోటీలను విజయవంతం చేసిన అధికారులను ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ అధికారి వెంకటేష్ శెట్టి, మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు, బీజేపీ నాయకులు బి.కొండయ్య, నాయకులు లక్ష్మారెడ్డి, చంద్రకాంత్ గౌడ్ , కటా సురేష్ గుప్తా, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవికుమార్, మున్సిపల్ వార్డు సభ్యులు, రైమ్ పటేల్, అలుకూరి పావని,ప్రభుత్వ అధికారులు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి ఫరీదుద్దీన్ నివాసంలో ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహణ

ఝరాసంగం (వాయిస్ టుడే): జహీరాబాద్ స్వర్గీయ మాజీ మంత్రివర్యులు మొహమ్మద్ ఫరీదుద్దీన్ గారి నివాసంలో ఇఫ్తార్ విందు అత్యంత ఘనంగా నిర్వహించబడింది. తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ ఇఫ్తార్ విందులో జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మొహమ్మద్ యూనుస్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకల్ సుభాష్ ముఖ్య అతిథులుగా పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. వార్డు కౌన్సిలర్లు జహంగీర్, అక్రమ్, అతిక్, అక్కని రంగ, అరుణ్ కుమార్, మొహమ్మద్ జమీల్, మొహమ్మద్ నిజాం తదితరులు హాజరయ్యారు. అలాగే నాయకులు మొహమ్మద్ కుతుబుద్దీన్, మొహమ్మద్ తాజుద్దీన్, శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సతీష్ సేర్, డాక్టర్ నసీర్, బి.జి. సందీప్, బాల్ రెడ్డి, మొహమ్మద్ షాహిబ్, మొహమ్మద్ మోయిన్, ముదాస్సిర్ తదితర ముఖ్య కార్యకర్తలు ఈ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.



## పేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన వల్లపుదాస్ కృష్ణ

హుజూర్ నగర్ ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలోని 19వ వార్డులో అనారోగ్యంతో బాధపడుతున్న వల్లపుదాసు కోటయ్య మరియు బత్తిని వెంకయ్య కుటుంబాన్ని19 వార్డ్ బృందం సభ్యులతో కలిసి కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారి కుటుంబాలకు, 5000 వేల చొప్పున 10,000 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి, వారి కుటుంబ సభ్యులకు కొండంత భరోసాను కల్పించారు.?ఈ కార్యక్రమంలో వల్లపుదాసు కృష్ణతో పాటు సయ్యద్ రఫీ, సైదా మేస్త్రి, మీరా, అలీ, బాబా, సలీం, షఫీ, పవన్, పొనుగుపాటి సత్యమయ్య, ఇమ్రాన్, సమీర్, నాగూల్ మీరా మరియు ఇతర ముఖ్య నాయకులు, పాల్గొని బాధితులకు అండగా నిలిచారు.

## ప్రజావాణి కార్యక్రమంతో సమస్యలు పరిష్కారం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ కలెక్టర్**

సిరిసిల్ల; ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజావాణి తో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.మొత్తం 154 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు పంపారు. ముందుగా గత ప్రజావాణిలో వచ్చిన అర్జీల పరిష్కారంపై ఆయా శాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ, పంచాయతీ రాజ్ శాఖా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి అర్జీని పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 72, గృహ నిర్మాణ శాఖకు 17, జిల్లా పంచాయతీ అధికారికి 15, డీఆర్డీఓకు 8, జిల్లా సంక్షేమ శాఖకు 7, ఎండీ సెస్ కు 6, ఎస్డీసీకి 5, జిల్లా విద్యాధికారి, ఉపాధి కల్పన అధికారికి 4 చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, జిల్లా వైద్యాధికారికి మూడు చొప్పున, ఎస్పీ కార్యాలయానికి 2, జిల్లా అటవీశాఖ అధికారి, జిల్లా ఎక్సైజ్ శాఖ, జిల్లా ట్రెజరీ శాఖ, పశు సంవర్ధక శాఖ, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, సిరిసిల్ల, ఎంపీడీఓ ఎల్లారెడ్డిపేట, డీఎం ఆర్టీసీ సిరిసిల్లకు ఒకటి చొప్పున వచ్చాయి.ప్రజావాణి లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపులి గురించి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి; ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ; ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మోత్కూరావు పేట జంగల్ లో పెద్దపులి సంచారిస్తుంది. అనే సమాచారం తో ఫారెస్ట్ రేంజు అధికారులను వివరాలను అడిగి తేలుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. మొన్నటి రోజున మోత్కరావు పేట (చందుర్తి-తొర్తి) అటవీ ప్రాంతంలో పాదముద్రాల గుర్తించినట్లు ప్రభుత్వ విప్ కు తెలిపిన అటవీ శాఖ అధికారులు.మోత్కూరావుపేట నుండి చందుర్తి జంగల్ రోడ్డు గుండా వెళ్లే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్థానిక ప్రజల్లో భయం నెలకొన్న నేపథ్యంలో పరిస్థితిని సమీక్షిస్తూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అటవీ శాఖ అధికారులకు ప్రభుత్వ విప్ సూచించారు.గ్రామస్తుల భద్రత దృష్ట్యా సమీప గ్రామాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. పులుల సంచారం ఉన్న ప్రాంతాల్లో రాత్రి వేళల్లో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని, పశువులను సురక్షిత ప్రదేశాల్లో కట్టివేయాలని ప్రజలకు తెలియజేయాలని అన్నారు..

## మహిళా సమైక్య భవన నిర్మాణా నికి నిధులు మంజూరు; ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే) : వేములవాడ నియోజకవర్గ పరిధిలోని భీమారం మండలం గోవిందరం గ్రామంలో 10 లక్షల తో నిర్మిస్తున్న మహిళా సమైక్య సంఘం (VO) భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. స్థానిక మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## వినూత్న రీతిలో కోతుల సమస్య కి పరిష్కారం

కోనరావుపేట; ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామం లో చాలా రోజుల నుంచి కోతుల బెడద ఎక్కువగా ఉంది. వీటి వల్ల ఇంటిపై ఉన్న పెంకులు, కూరగాయల చెట్లకు నష్టమే కాకుండా, దారిన పోయే వారిని సైతం భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. చిన్న పిల్లల సంగతి అయితే చెప్పనక్కర్లేదు.ఈ సమస్యని గ్రామ పంచాయతీ పాలకవర్గం దృష్టికి తీసుకెళ్ళగా, సర్పంచ్ గీతాంజలి సంతోష్ గారు, ఉపసర్పంచ్ బుట్టి వంశీ కృష్ణ, మానుక ఎల్లయ్య, ఉలిసె రాజు, మిగతా వార్డు సభ్యులు వారు వినూత్న రీతిలో పరిష్కారం చేపట్టారు. గెరిల్లా సూట్ ని కొనుగోలు చేసి, దానిని పంచాయతీ సిబ్బంది కి ధరింపజేసి ఇళ్ళ మధ్యలో, పంట పొలాల వైపు, కోతులు ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో తిరగడం వల్ల అవి బెదిరి పరుగులు తీస్తున్నాయి. ఈ ఆలోచన వల్ల ఈ కోతుల సమస్య కొంతవరకు తీరుతుందని భావిస్తున్నారు.

## కుమ్మెర నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**రజక సంఘం. సీనియర్ నాయకులు సిహెచ్ దత్తు డిమాండ్**



ఝరాసంగం(వాయిస్ టుడే) : నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన అమానుష ఘటనపై ఝరాసంగం మండల కేంద్రమైన.రజక సంఘం సీనియర్ నాయకులు సిహెచ్ దత్తు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం విలేకరులతో మాట్లాడిన ఆయన, ఈ ఘటనలో నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

**ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి:** ఈ నెల 21న జరిగిన దాడిలో రెండు నెలల పసికందును నిర్దాక్షిణ్యంగా తొక్కి చంపడం, మహిళలపై విచక్షణారహితంగా దాడి చేయడం మానవత్వానికే మాయని మచ్చని దత్తు పేర్కొన్నారు. అభం శుభం తెలియని పసి శిశువు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని, మహిళల గౌరవానికి భంగం కలిగేలా ప్రవర్తించడం సిగ్గుచేటని ఆయన ఖండించారు.

**ముఖ్య డిమాండ్లు:** వేగవంతమైన విచారణ: ఈ ఘటనపై తక్షణమే చట్టపరమైన విచారణ జరిపి, నిందితులకు ఉరిశిక్ష పడేలా చర్యలు తీసుకోవాలి.

బాధిత కుటుంబానికి సాయం: బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే భారీ ఆర్థిక సహాయం అందించి, వారికి రక్షణ కల్పించాలి. శాంతి భద్రతలు: సమాజంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మహిళల రక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలి.బాధిత కుటుంబానికి న్యాయం. జరిగే. వరకు తమ పోరాటం ఆగదని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## హుజూర్ నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలి

**హుజూర్ నగర్ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా**

హుజూర్ నగర్ ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే ప్రతినిధి) : హుజూర్ నగర్ నేరేడుచర్ల మున్సిపాలిటీల ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని హుజూర్ నగర్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అన్నారు.సోమవారం హుజూర్ నగర్ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు దొంతగాని రాజా రమేష్ ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు హుజూర్ నగర్ నేరేడుచర్ల మున్సిపాలిటీల చైర్మన్ వైస్ చైర్మన్ లు గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దొంతగాని శ్రీనివాస్ గౌడ్,కొణతం చిన్న వెంకటరెడ్డి,తన్నీరు మల్లికార్జునరావు,నూకల సందీప్ రెడ్డి లను కలసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రెండు మున్సిపాలిటీలు అన్ని రంగాలుగా అభివృద్ధి జరగాలని ఆ స్థాయిలో రెండు మున్సిపాలిటీ పాలకవర్గాలు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి లింగం మధు. ఉపాధ్యక్షులు త్రిపురం నరసింహ రెడ్డిఠఙ.తండు వెంకన్నఱఅవషం,నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి సాముల వెంకట రెడ్డి టీవీ9.‾బషయి-ష్ట్ర 143 నియోజకవర్గ అధ్యక్షుడు త్రిపురం రమేష్ రెడ్డి,10 టీవీ శంకర్,బిగ్ టీవీ వెంకటరెడ్డి,టీవీ 5 ఆది నారాయణ,ఖఎఅ తండు నరేష్ కుమార్,మహా టీవీ దొంతగాని రమేష్,రాజ్ న్యూస్ కంపాటి సందీప్,ఎతీఎ అవషం బాలు,ఎజతీనరసింహా రావు,99 టీవీ శ్యామ్,స్వతంత్ర న్యూస్ మహేష్, మెగా 9 నారపరెడ్డి లు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుని నియామకం

**అధ్యక్షులుగా సోమగాని నరేందర్**




హుజూర్ నగర్ ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణానికి చెందిన డాక్టర్ సోమగాని నరేందర్ ను రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ ఎల్ డి ) పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ ఆ పార్టీ అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ సోమవారం హైదరాబాదులోని రాష్ట్ర కార్యాలయంలో నియామక పత్రం అందజేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యపేట జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికై పోరాటం చేస్తూ జనంలోకి ఆర్ ఎల్ డి పార్టీని తీసుకెళ్తూ బలోపేతం చేయాలని సూచించారు.

## ఘనంగా పాస్టర్ మోషే బాబుకి సన్మానం



ముదిగొండ మండలం ఫిబ్రవరి 23 వాయిస్ టుడే బీ ముదిగొండ మండల పరిధిలోని స్థానిక న్యూ లక్ష్మీపురం గ్రామంలోని ఇమ్మానుయేలు ప్రార్థన మందిరంలో గత 40 రోజులుగా జరుగుతున్న ప్రత్యేక ఉపవాస ప్రార్థనలు నేటితో ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు కూడిక సందర్భంగా పాస్టర్ పల్లెపొంగు మోషే బాబుని గ్రామ నాయకులు మరియు ప్రముఖులు ఘనంగా సన్మానించారు.ముగింపు ప్రార్థనల అనంతరం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లెపొంగు రమేష్,మాజీ సర్పంచ్ వాకధాని కన్నయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 40 రోజుల పాటు నియమ నిష్టలతో లోక కల్యాణం కోసం ప్రార్థనలు నిర్వహించిన పాస్టర్ మోషే బాబు ఆధ్యాత్మిక సేవలను వారు కొనియాడారు. అనంతరం ఆయనకు శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొట్టే శ్రీనివాసరావు, కొట్టే శ్రీరాములు, వెలటూరి పౌలు మరియు ఇతర గ్రామ ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం అందరికీ తీర్థ ప్రసాదాలు మరియు విందు ఏర్పాటు చేశారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం

హైదరాబాద్
మంగళవారం 24 ఫిబ్రవరి 2026



## బిజెఆర్ వ్యవసాయ కళాశాల - ప్రతిభలకు ప్రసిద్ధి

**పిజెటీఏయు యువజనోత్సవాలలో**
**బిజెఆర్ అగ్రికల్చరల్ కాలేజ్ కి ఓవరాల్ ఛాంపియన్ షిప్.**

సిరిసిల్ల; ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే) : తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం వారు విద్యార్థుల సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, ఆధునిక ఆలోచనలను వెలికితీసే కార్యక్రమం అగ్రి యూత్ ఫెస్ట్ (యువజనోత్సవాలు) ఈనెల 19వ తేది నుండి 21వ తేది వరకు 3 రోజుల పాటు రాజేంద్ర నగర్ లో ఘనంగా నిర్వహించారు. దీనిలో రాష్టవ్యాప్తంగా ఉన్న 13 వ్యవసాయ కళాశాలలు పాల్గోన్నాయి. యువజనోత్సవాలలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు విశిష్ట ప్రతిభ కనపరిచారు. గ్రీన్ ఎక్స్పో, స్టోరీ టెల్లింగ్, జానపద గీతాలు, ఒగ్గుకథ, డ్యాన్స్ బీట్ లైవ్ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచారు. అలాగే ఉపన్యాసం వ్యాసరచన, దేశ భక్తి గీత రచన, స్పెల్ బీ, ఎకో రంగోలి, లైవ్ పెంటింగ్ పోటీలలో ద్వితీయ స్థానంలో నిలిచారు. జానపద నృత ప్రదర్శనలో తృతీయ స్థానంలో లో నిలిచారు. విద్యార్థుల ప్రతిభకు, సృజనత్మకతకు ఈ యువజనోత్సవాలలో ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డా. కె.బి. సునీతాదేవి విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ.. యూనివర్శిటి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తమ కళాశాలకు మంచి పేరు తీసుకు రావడానికి కృషి చేసిన విద్యార్థులకు, బోధన, బోధనేతర సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొని తమకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.



## విద్యార్థులు ఒత్తిడిని జయిస్తే మంచి ఫలితాలు సాధిస్తారు : ధనపురి సాగర్

కరీంనగర్,ఫిబ్రవరి 23(వాయిస్ టుడే):హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ 1వ డివిజన్ ఆరేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 23 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అట్టలు మరియు పెన్నులు డివిజన్ కార్పొరేటర్ బారి అపర్ణ జితేందర్ చేతుల మీదుగా అందజేయడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు.ఈ సందర్భంగా సాగర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షలను పండుగలాగా భావించాలని, భయపడకుండా,ఇతర విద్యార్థులతో పోల్చుకోకుండా,ఒత్తిడిని జయిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు.అలాగే ప్రశ్నపత్రంను మూడు నాలుగు సార్లు చదివి అర్థం చేసుకొని సమాధానం రాయడానికి పూనుకోవాలని సూచించారు.రాబోవు వార్షిక పరీక్షలో ఏ విద్యార్థి అయితే 560 పై మార్కులు సాధిస్తారు వారికి సంస్థ పక్షాన 2016 నగదు పారితోషికం అందజేయడం జరుగుతుందని తెలిపారు.కార్పొరేటర్ జితేందర్ మాట్లాడుతూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు అని తెలిపారు.ఈ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ ను శాలువా మెమొంటోతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,సంస్థ సభ్యులు శ్రీధర్ రెడ్డి,కే.మన్ సాయి,హిమ సాయి, వి.ఉదయ్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## సుడా అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షా సమావేశం

**నాణ్యతతో పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచన**

**సుడా వైస్ ఛైర్మన్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి**
**చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సమీక్షా**

కరీంనగర్,ఫిబ్రవరి 23(వాయిస్ టుడే):సుడా అభివృద్ధి పనులు నగర మరియు పరిసర ప్రాంతాల సుందరీకరణ పనులు తదితర అంశాలపై సుడా వైస్ చైర్మన్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఇప్పటివరకు టెండర్ ప్రక్రియ పూర్తయి పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే త్వరితగతిన పూర్తి చేయాలని నగరంతో పాటు పరిసర గ్రామాల ప్రధాన రహదారులు జంక్షన్లు డివైడర్ల సుందరీకరణ కు అధిక ప్రాధాన్యతనిస్తూ పనులకు రూపకల్పన చేయాలని అధికారులను ఆదేశించారు.టెండర్ ప్రక్రియ పూర్తయిన వర్టికల్ గార్డెన్లు,జంక్షన్ల సుందరీకరణ మరియు పార్కుల పనులు వెంటనే ప్రారంభించాలని సూచించారు.ఐడిఎస్ఎంటీలో బ్యాలెన్స్ పనులు వారం రోజులలో పూర్తి చేయాలని ఫుడ్ కోర్టు పనుల శంకుస్థాపనకు అన్ని ఏర్పాట్లు చేయాలని డివైడర్ల మధ్యన పాట్స్ ఏర్పాటు చేసి వాటిలో రకరకాల పూల మొక్కలతో సుందరీకరణ చేయాలని నిర్ణయించారు.ఎన్టిఆర్ విగ్రహం కూడలితో పాటు నూతనంగా జంక్షన్ల సుందరీకరణకు రూపకల్పన చేయాలని అధికారులకు సూచించారు.పనులు నడుస్తున్న రాజీవ్ చౌక్,యూనివర్సిటీ ముందు జ్యోతిబా పూలే జంక్షన్ వెంటనే పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఎస్ఈ రాజ్ కుమార్,ఈఈ శివానంద్,డిఈ ఏ.రాజేంద్ర ప్రసాద్,ఏఈలు పి.సతీష్, టి.సతీష్,వర్క్ ఇన్స్పెక్టర్ అజ్మల్ పాల్గొన్నారు.

## కుమ్మెరమల్లన్న జాతరలో రజక కుటుంబంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి




జమ్మికుంట ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణంలోని చౌరస్తా నుండి బస్టాండువరకు కొవ్వొత్తుల ర్యాలీ బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సోదరులు అందరూ కలిసి నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో బీసీ బిడ్డ (రజక ) కులస్తులపై జరిగిన దాడినీ నిరసిస్తూ బీసీ కులస్తులను చాలా చిన్న చూపు చూస్తూ ఇలాంటి దాడులను చేస్తున్న అగ్రకులాలపై ఉక్కు పాదం మోపి వారి దుశ్చర్యలను ఖండిస్తూ ఇలాంటి అమానుష ఘటనలు మళ్లీ ఎప్పుడు జరగకుండా మన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వారందరి మద్దతు కోరుతూ సోమవారం రోజు సాయంత్రం గాంధీ చౌరస్తా వద్ద క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ నిరసన ర్యాలీలో బీసీ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దబ్బెట రవీందర్ , టంగుటూరి రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య, అంబేద్కర్ సంఘాల రాష్ట్ర కార్యదర్శి మాదాసు మొగిలి, ఆకుల రాజేందర్, వరంగటీ సదానందం,కిరణ్ కుమార్, దర్మల శంకర్ ,బీసీ ఎస్సీ ఎస్టీ జేసియా పిసిఎస్సి ఎస్టి హుజురాబాద్ నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ చందు సందీప్,వాసాల రామస్వామి,రామంచ భరత్ విజగిరి రాజు,సజ్జు ,బుడిగే శ్రీకాంత్ ,ఆవుల తిరుపతి, మారేపల్లి బిక్షపతి, బోయిని సమ్మయ్య మల్లికార్జున్, దాసరి రామ్మూర్తి, ,మారేపల్లి బిక్షపతి, బూరుగుపల్లి నాగరాజు, ధర్మల రామ్మూర్తి, ఆగిత అశోక, వరంగంటి శ్రీనివాస్, ఒజ్జ శ్రీనివాస్, బూరుగుపల్లి రాము, సంపత్, శ్రీనివాస్, మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సంసద్ ఖేల్ మహోత్సవ్ పేరిట క్రీడా పోటీలు మార్చి 1 నుండి 7 వరకు

**జరగబోయే క్రీడా పోటీలు యువ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతో దోహదం**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి.**

కరీంనగర్,ఫిబ్రవరి 23(వాయిస్ టుడే):సంసద్ ఖేల్ మహోత్సవ్ పేరిట క్రీడా పోటీలు మార్చి 1 నుండి 7 వరకు జరుగుతాయని,ప్రధానంగా పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో మార్చి ఒకటి నుండి 3 వరకు,గెలుపొందిన జట్లకు 5,6,7 తేదీల్లో కరీంనగర్ హెడ్ క్వార్టర్ లో ఈ క్రీడా పోటీలు కొనసాగుతాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు.కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలోసంసద్ ఖేల్ మహోత్సవ్ నిర్వహణ ఏర్పాట్ల కోసం బీజేపీ ముఖ్య నేతలు, ఇన్చార్జిలతో సన్నాక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని స్పోర్ట్స్ పవర్ హౌస్ గా మార్చాలని విజన్ పెట్టుకున్నారని,ఆ దిశలోనే ప్రతి ఏటా ఖేల్ మహోత్సవ పేరిట క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ క్రీడా పోటీల నిర్వహణ వల్ల ముఖ్యంగా ఎంతోమంది క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసే అవకాశం ఉంటుందన్నారు.జరగబోయే క్రీడా పోటీలను పురుషులు,మహిళలకు వేర్వేరుగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కబడ్డీ, కోకో,వాలీబాల్,హాకీ,అట్లాటిక్స్ 100,400 మీటర్ల పరుగు పందెం, హై, లాంగ్ జంప్,షాట్ పుట్,జావలన్, డిస్క్ త్రో లాంటి ముఖ్యమైన క్రీడా పోటీలను నిర్వహిస్తున్నందున, ఆయా క్రీడా పోటీల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులందరూ పాల్గొని ఖేల్ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఆయా క్రీడా పోటీల్లో పాల్గొనడానికి ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఈనెల 25 నుండి 27 వరకు అసెంబ్లీ వారిగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇ నుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి,కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్,కార్పొరేటర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి,సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ,అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నేతలు,కార్పొరేటర్లు, నాయకులు,ఇన్చార్జులు పాల్గొన్నారు.



## అగ్రకుల రెడ్డి నాయకులను కఠినంగా శిక్షించాలి

**బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘాల డిమాండ్**

కరీంనగర్,ఫిబ్రవరి 23(వాయిస్ టుడే):నాగర్ కర్నూల్ లోని కుమ్మర మల్లన్న జాతరకు వెళితే మీరు గుడి లోపటికి రావద్దు అంటూ రజక కులానికి చెందిన భార్యాభర్తలను అగ్రకుల రెడ్డి సామాజిక చెందిన నాయకులు విచక్షణ రహితంగా దాడి చేయడమే కాకుండా రెండు నెలల పసికందును కాళ్లతో తొక్కి చంపేశారు.ఈ మరణానికి కారణమైన అగ్రకుల రెడ్డి సామాజిక చెందిన వారిని కఠినంగా శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి,బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాదాసు సంజీవ్, జిల్లా కార్యదర్శి వాయిల రాజ్ కుమార్ తో కలసి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం వినతి పత్రం ఇచ్చారు.దానికి పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం స్పందిస్తూ తప్పకుండా న్యాయం జరిగేలా మా వంతుగా డీజీపీ వినతి పత్రం పంపించి నిందితులకు కఠిన శిక్ష పడేలా చేస్తామని హామీ ఇచ్చారు.

## అగ్రకుల రెడ్డి నాయకులను కఠినంగా శిక్షించాలి

**బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘాల డిమాండ్**



కరీంనగర్,ఫిబ్రవరి 23(వాయిస్ టుడే):నాగర్ కర్నూల్ లోని కుమ్మర మల్లన్న జాతరకు వెళితే మీరు గుడి లోపటికి రావద్దు అంటూ రజక కులానికి చెందిన భార్యాభర్తలను అగ్రకుల రెడ్డి సామాజిక చెందిన నాయకులు విచక్షణ రహితంగా దాడి చేయడమే కాకుండా రెండు నెలల పసికందును కాళ్లతో తొక్కి చంపేశారు.ఈ మరణానికి కారణమైన అగ్రకుల రెడ్డి సామాజిక చెందిన వారిని కఠినంగా శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి,బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాదాసు సంజీవ్, జిల్లా కార్యదర్శి వాయిల రాజ్ కుమార్ తో కలసి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం వినతి పత్రం ఇచ్చారు.దానికి పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం స్పందిస్తూ తప్పకుండా న్యాయం జరిగేలా మా వంతుగా డీజీపీ వినతి పత్రం పంపించి నిందితులకు కఠిన శిక్ష పడేలా చేస్తామని హామీ ఇచ్చారు.ద

## మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా శాఖ ఆద్వర్యంలో కలెక్టరెట్ వద్ద దర్నా**

కరీంనగర్, ఫిబ్రవరి 23(వాయిస్ టుడే):రాష్ట్రంలో మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేదంటే జాగృతి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తామని జాగృతి పార్టీ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.జాగృతి కార్యలయంలో నిర్వహించిన తెలంగాణ జాగృతి మహిళ విభాగం సమావేశం గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 6 గ్యారెంటీలు నాలుగు వందల ఇరవై హామీలు ఇచ్చి అధికారంలోకి రావడం జరిగింది. కానీ ప్రభుత్వం ఇప్పటి వరకు వాటిని అమలు చెయ్యకుండా మహిళలను నిర్లక్ష్యం చేస్తుందని అందుకే తెలంగాణ జాగృతి ఆద్వర్యంలో ఈనెల 25.వ తేది బుధవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చెయ్యాలని నిర్ణయం చేయడం జరిగిందని.ఈ ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి పథకంలో భాగంగా ఇస్తామని చెప్పిన రూ.2,500 రూపాయలు కానీ,కళ్యాణలక్ష్మితో కలిపి ఇస్తామని చెప్పిన తులం బంగారం కానీ ఇప్పటికీ ఇవ్వలేదు. చేయూత పథకం క్రింద 4000 పింఛన్ ఇప్పటికీ దిక్కులేదు,విద్యార్థినిలకు ఇస్తామని చెప్పిన స్కూటీల సంగతి ఇప్పటికీ ఉసేలేదు కాని అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఆడబిడ్డలకు అనేక హామీలు ఇచ్చి ప్రభుత్వం లోకి వచ్చి ఇరవై ఐదు మాసాలు గడిచిన మహిళలకు ఇస్తామన్న ఏఒక్క హామీ కూడ ఇప్పటికీ నెరవేర్చలేదు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆడబిడ్డలకు ఇచ్చిన హామీలను ఎగగొట్టే ప్రయత్నం చేస్తున్నందుకు నిరసన బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా శాఖ ఆద్వర్యంలో దర్నా చేయడం జరుగుతుందని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ఈ సమావేశానికి జిల్లా జాగృతి మహిళ విభాగం అధ్యక్షురాలు అక్కం శివరాణి అధ్యక్షత వహించాగ,జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, పిన్నింటి సంగీతా రెడ్డి,జంగ అపర్ణ, ఐలా ప్రసన్న,కాంతాల రోజారెడ్డి, నవ్వ పాల్గొన్నారు.

## నెరవేరిన స్వంత ఇంటి కల లబ్ది దారుల కళ్ళల్లో ఆనందం



బోయినపల్లి ఫిబ్రవరి 23: కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పతకం నిరుపేదల కళ్లలో ఆనందం వ్యక్తం అవుతుంది.ఎన్నో ఏళ్లుగా కలలు కంటున్న స్వంత ఇంటి కల నెరవేరుతుంది.విలాసాగర్ గ్రామానికి చెందిన సారవ్వ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పతకం లో ఇల్లు నిర్మించుకొని గృహ ప్రవేశం చేయగా గ్రామ సర్పంచ్ ఏనుగుల కనుకయ్య ఆమెను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వంత ఇంటి కల నెరవేరినందుకు సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు

## పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్,పెన్నులు అందజేసిన బిజెపి మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఫిబ్రవరి 23 : బోయిన్పల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ స్కూల్, మోడల్ స్కూల్ , జెడ్పిహెచ్ఎస్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వార్షిక పరీక్షలలో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షిస్తూ పెన్నులు స్కేల్ పెన్సిల్ ఎగ్జామ్ ప్యాడ్స్ బహూకరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ.. భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి ఆశీస్సులతో, కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ ప్రేరణతో ఈ కార్యక్రమాన్ని బోయిన్పల్లి మండలంలోని జడ్పీహెచ్ఎస్, కస్తూర్బా గాంధీ , మోడల్ స్కూల్లో పదవ తరగతి చదివే ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు. 10వ తరగతి విద్యార్థుల జీవితంలో ఈ పరీక్షలు కీలక మలపని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధమై ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. చదువు కేవలం మార్కుల కోసం కాకుండా వ్యక్తిత్వ వికాసానికి మరియు భవిష్యత్తు నిర్మాణానికి పునాది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ , కస్తూర్బా గాంధీ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు



బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, స్తంభంపెల్లి సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్ సీనియర్ నాయకులు సుంకపాక ప్రభు మెరుపుల గంగాధర్ ఇల్లందుల బాలయ్య సారంపల్లి రాజు, జనగాం లక్ష్మణ్, మినుములు శ్రీనివాస్ ,పెంచాలా మహేష్, స్వామి కుమార్ , కిరణ్ ,గంగాధర్ చారి, ముసుకు విజయేందర్ రెడ్డి, రజనీకాంత్ నిఖిల్, వినయ్, రాచర్ల రాజేశం కల్యాణ అనిల్, లకార్యకర్తలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

Printed by Published by : Kotha Laxman on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar,Editor: Kotha Laxman.